


www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 9 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 200 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఎల్బీ స్టేడియంలో మెగా డీఎస్సీ వేడుక

సిఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ



## త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

**యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం**

**లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి**

**విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్**

**ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష**

**ఖమ్మం,అక్టోబర్ 8 (అక్షరం న్యూస్):**

విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్



## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం

స్క్రాప్ పాలసీ అధ్యనంతో ఇక్కడా అమలు

ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్

రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



## హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి

ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం

90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం

మరోమారు విపక్షపాత్రకు పరిమితమైన కాంగ్రెస్




## కాశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమికి సంపూర్ణ మెజార్టీ

నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6

ఒమర్ సిఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం

**శ్రీనగర్,అక్టోబర్ 8:**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం,



## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం

ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,అక్టోబర్ 8 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

పాలేరులో ఉచిత చేపపిల్లల పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం,అక్టోబర్ 8 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రాజెక్టులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వం పేదప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు.వరదల్లో కనీవిని ఎరుగని రీతిలో ఇక్కడి ప్రజలు నష్టపోయారు. మత్స్యకారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంది. చేపల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా చేస్తుంది.

## హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలు

ముగిసిన అజహరుద్దీన్ ఇడి విచారణ



**హైదరాబాద్,అక్టోబర్ 8 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 10గంటల పాటు ఆయన్ను ఈడీ అధికారులు విచారించారు. హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలపై ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం.

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని,

ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

# రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

**హైదరాబాద్,అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)::**

రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని

తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు. 'ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి

చండీఘర్,అక్టోబర్ 8: హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్.. హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాలైంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాలై.. కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా.. హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ.. జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.

## కాశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమికి సంపూర్ణ మెజార్టీ

ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు. ఎన్సీ

భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేకపోయింది. కేవలం 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీకి ఈసారి గట్టి దెబ్బ పడింది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు.

జమ్మూకశ్మీర్‌లో ఓట్ షేర్ పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినట్టు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకటించింది. 25.64 ఓటింగ్ శాతాన్ని బీజేపీ దక్కించుకోగా, జేకేఎన్‌సీ 23.43 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 11.97 ఓటింగ్ షేర్ దక్కించుకోగా, జేకేపీడీపీకి 8.87 శాతం ఓటింగ్ షేర్ వచ్చింది.

బారాముల్లా, గుల్‌మార్గ్, సోనావరి, కర్నాహ్, ట్రెహ్‌గావ్, లోలబ్, సోపోర్, ఉరి, బనిహాల్, గందెర్బల్, బుద్గాం, నౌషెరా, మెంథార్, పహల్గావ్, రాంబాన్, లాల్ చౌక్, హబ్బకడల్, హజ్రత్బల్, అనంత్ నాగ్ వెస్ట్, శ్రీగువ్వారా-బిజ్‌బెహర తదితర సీట్లు జేకేఎన్‌సీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ బండిపోర, సెంట్రల్ షా÷-టలెంగ్, దూరు, అనంతనాగ్, రాజౌరి, వాగూర-క్రీరి సీట్లలో గెలుపొందింది. బీజేపీ గెలిచిన సీట్లపై రియాసి, ఉదంపూర్ ఈస్ట్, ఉదంపూర్ వెస్ట్, చెనాని, బసోహ్లి, సాంబ, జమ్మూ ఈస్ట్ , జమ్మూవెస్ట్, నగ్రోట, కిష్త్వార్, జమ్మూ నార్త్, అక్నూర్, జస్రోటా, దోడా వెస్ట్, శ్రీ మాతా వైష్ణో దేవి తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు తమ కూటమి నిరంతర పోరాటం సాగిస్తుందని చెప్పారు.

## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నె÷-లకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు

చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టులో నాగార్జున వాంఙ్మూలం

### మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి

హైదరాబాద్,అక్టోబర్ 8

: తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది.

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో చేపపిల్లల పంపిణీ చేస్తుంది. మృత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. రాజకీయ, ఆర్థికంగా ఈ సామాజికవర్గం అభివృద్ధి కావాలని సీఎం రేవంత్ ?ఆలోచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నం. మీ ఎమ్మెల్యేగా మీకు అండగా ఉంటా.. అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా' అని పొంగులేటి అన్నారు

## హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలు

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' హెచ్‌సీఏ కేసులో ఈడీ విచారణకు పిలిచింది. ఈడీ అధికారులకు సహకరించాను. నాపై పెట్టిన కేసులన్నీ అక్రమ కేసులే. కుట్రపూరితంగా నాపైఅక్రమ కేసులు పెట్టారని తెలిపారు. హెచ్‌సీఏలో జరిగిన ఆర్థిక అవకతవకల వ్యవహారంలో ఇటీవల ఈడీ ఆయనకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అజహర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించగా.. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయానికి వెళ్లారు.

## ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

హైదరాబాద్,అక్టోబర్ 8(ఆర్ఎన్ఎ): ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగునుంది. డిఎస్సీ అర్థ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్లించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

## ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిన కాశ్మీర్

### 370 రద్దుతో వెల్లివిరుస్తున్న స్వేచ్ఛ

### ఉగ్రవాదం నుంచి బయటపడ్డ రాష్ట్రం


శ్రీనగర్,అక్టోబర్ :కశ్మీరీ ఓటర్లు నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికే పట్టం కట్టారు. ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలతో సతమతమవుతున్న జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం వెల్లివిరుస్తోంది. 370 ఆర్టికల్ రద్దు తరవాత చేపట్టిన చర్యలు అక్కడ సాధారణ స్థితికి తీసుకుని వచ్చాయి. ఒకప్పుడు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చిన ప్రజలే.. తాజా ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ముందు బారులు తీరడం, ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తీరు మార్పునకు సంకేతంగా కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ పలు కీలక నిర్ణయాలతో ముందుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యం అనేక ఆపరేషన్లను చేపట్టింది. అంతేకాకుండా అక్కడ ఎన్నికలను బహిష్కరిస్తామని చెప్పే జమాతే ఇస్లాం వంటి వేర్పాటువాద సంస్థలు కూడా తమ గళాన్ని మార్చినట్లు కనిపిస్తోంది. తమకు తుపాకులు, రాళ్లలో విశ్వాసం లేదని భావించిన స్థానికులు ప్రజాస్వామ్యం వైపే మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దీని నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ జమ్మూ కశ్మీర్ అభివృద్ధి నినాదమే తమ అజెండా అని కాషాయ పార్టీ ముందుకెళ్లింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. ఇది రాజ్యాంగబద్ధమేనని, జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడమూ చెల్లుబాటవుతుందని స్పష్టంచేసింది. అయితే, సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని, సెప్టెంబరు 30 కల్లా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఎన్నికలను ఈసీ ప్రశాంతంగా నిర్వహించింది. ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చుట్టే రాజకీయం కొనసాగింది. అక్కడి ప్రధాన రాజకీయ పక్షాలన్నీ ఈ ఎన్నికలను రెఫరెండంగా భావించాయి. తాము అధికారంలోకి వస్తే 370ని పునరుద్ధరణకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటిస్తూ వచ్చింది. అయితే మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ మాత్రం ఈ విషయంలో ఎన్సీ వాదనకు దూరంగా ఉంది. ఇక రాష్ట్ర

రాజకీయాల్లో చక్రం తిప్పిన పీడీపీ గళం ఈసారి పూర్తిగా మూగబోయింది. భాజపా మాత్రం త్వరలోనే రాష్ట్ర హోదా కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. తాజా తీర్పుతో కేంద్రంపై జమ్మూకశ్మీర్ ప్రజలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కశ్మీర్‌లో ముస్లిం జనాభా ఎక్కువ కాగా.. జమ్మూలో హిందువుల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. అయితే, 2014లో జమ్మూ కశ్మీర్‌లో చివరిసారి ఎన్నికలు జరగ్గా అప్పుడు 87 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఇటీవల చేపట్టిన నియోజకవర్గాల పునర్‌వ్యవస్థీకరణతో జమ్మూ ప్రాంతంలోని శాసనసభ స్థానాల సంఖ్య 37 నుంచి 43కి పెరిగింది. కశ్మీర్ ప్రాంత నియోజకవర్గాల సంఖ్య ఒకటి మాత్రమే పెరిగి 47కు చేరింది. తాజా ఎన్నికల్లో జమ్మూలో చతికిలపడిన కాంగ్రెస్.. కశ్మీర్‌లో మెరుగైన ఫలితాలు సాధించింది. జమ్మూ రీజియన్‌లో 29 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ కేవలం ఒక్క చోట మాత్రమే కాంగ్రెస్ గెలుపొందింది. అటు భాజపా మాత్రం జమ్మూలో తన పట్టు కొనసాగించింది. మొత్తంగా మెజార్టీ మార్కును సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి ఆధ్వరంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

## అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

### రెండు రాష్ట్రాల్లోనూ భంగపాటు

న్యూఢిల్లీ,అక్టోబర్ 8



: హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా.. జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి హవా కొనసాగిస్తోంది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇప్పటికే ఢిల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కుంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కుంటోంది.

# పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జంగాలపల్లి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి, అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్





**రామగుండం, అక్టోబర్8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగరంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్ ఉన్న చివరి పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండంలోని 3వ డివిజన్ జంగాలపల్లి లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండం నగరంలో మొత్తం 670 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టగా, 570 ఇళ్ళు పూర్తి చేసి పెయింటింగ్ జరుగుతుందని, 56 ఇండ్లు ప్లాస్టింగ్ దశలో ఉన్నాయని, 34 ఇండ్లలో ఇటుకల నిర్మాణం జరుగుతుందని అధికారులు వివరించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం సంబంధించి పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని, పనుల వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని అన్నారు.అనంతరం రామగుండంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణ కింద మంజూరు చేసిన పనులను వివిధ ప్రాతిపదికను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చన పూజలు...

### భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు





**ఖమ్మం/ వైరా అక్టోబర్ 8( అక్షరంన్యూస్)**

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి షష్ఠి రోజున శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సాయి నగర్ లో ఉన్న శ్రీ శిరిడి సాయి మందిరంలో మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలకు మధురాంతకం వెంకటేశ్వరరావు దంపతులు పూజా సామాగ్రిని అందించారు. రామాలయంలో వాసవి కిట్టి పార్టీ అందించారు.కుంకుమార్చన పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా అమ్మవారి వెండి ప్రతిమ బాబా వారి విగ్రహమును సాయి బాబా మందిరంలో మధురాంతకం వెంకటేశ్వర కళ్యాణి కరుణ దంపతులు అందించారు. పీటల మీద కూర్చుని పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు కార్యక్రమంలో బొగ్గవరపు సునీత కొదుమూరు భాగ్యలక్ష్మి రంగా వాసవిమాదినేని సునీత నూకల అన్న పూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సక్సెస్..

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 08(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ సూచనల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొల్లోనిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొల్లి సుమన్ మాట్లాడుతూ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలోని వృద్ధులకు, మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.శిబిరం ఏర్పాటు చేసేందుకు సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ కి, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిషన్ రావు, మహమ్మద్ తహర్ మసూద్, సిబ్బంది శివకుమార్, క్రాంతి, సతీష్, మాజీ సర్పంచ్ గోనెల సంపత్, పొన్నం వనజ, పి గోపాల్ రావు, గోవిందరావు, మేడబోయిన పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు లోనే శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 08:**

మండల కేంద్రంలోని ఎఎస్ ఆర్ గార్డెన్ లో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు లోనే శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారంమారుజోడు రాంబాబు యువసేన సభ్యుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో గడ్డమీద కిరణ్ గౌడ్ రాంబాబు యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, శాగా శీను, బంధ కుమార్, బొమ్మన భరత్, రొయ్యల భాస్కర్, రొయ్యల కమలాకర్, ఎండి అబ్బు పాల్గొన్నారు

## పిఆర్ టియు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు గా కూరాకుల సైదయ్య

### సైదయ్య ను అభినందించిన..ఎమ్మెల్సీ కూర రఘోతం రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

ఈ నెల 7,8 తేదీ లలో హైదరాబాద్ లో జరిగిన పిఆర్ టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు గా ఏన్కూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ కూరాకుల సైదయ్య ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఏన్కూర్ పిఆర్ టియు మండల శాఖ అధ్యక్షుడు చింతా రాజు. ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు,ఖమ్మం పిఆర్ టియు జిల్లా శాఖ, మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.





# ఎందరో అభాగ్యులకు అండగా లయన్స్ క్లబ్ ..

### సేవే లక్ష్యంగా ముందడుగు... ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

సమాజంలో ఎంతో మంది దారి ధ్యానికి దిగువున జీవనం సాగిస్తున్నారని ఎంతోమంది అభాగ్యులకు అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ ప్రజాదరణ పొందుతుందని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరాలోని ఎం ఆర్ కే టవర్స్ నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా 320%జు% గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి పిలుపుమేరకు ఒకరోజు ఒక సేవ కార్యక్రమంలో భాగంగా ఎనిమిది మంది నిరుపేదలకు పదివేల రూపాయలు విలువైన నిత్యవసర సరుకులను మంగళవారం ఎం ఆర్ కే టవర్స్ నందు లయన్స్ క్లబ్ సభ్యులందరూ కలిసి అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ అట్టడుగున వున్న నిరుపేదలకు విశిష్ట సేవలందించి వారిని సమాజంలో గుర్తింపు తీసుకురావడానికి వైరా లయన్స్ క్లబ్బులు అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు నిరుపేదలకు
సేవలు అందించివారిని అభివృద్ధి చేయడమే క్లబ్బులో ప్రధాన ఉద్దేశం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలు అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఒకరోజు ఒక సేవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ కొల్ల రాంబాబు సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్



పెనుగొండ ఉపేందర్ రావు జిల్లా హంగర్ రిలీఫ్ కమిటీ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు కట్ల సురేష్ మిట్టపల్లి రాఘవరావు తాటికొండ రాము తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్లు గా భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు





### 23 పతకాలు గెలుపొందిన అథ్లెట్లు...

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ, జవహర్లాల్ నెహ్రు స్టేడియంలో ఈ నెల 7 మరియు 8వ తేదీలలో జరిగిన పదవ రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్ లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 30 మంది ఫల్గుని మొత్తం 23 పతకాలు గెలుపొందారు. ఇందులో 7 బంగరు పతకాలు 10 రజిత పతకాలు6 కాంశ్య పతకాలు అంతేకాక 53 పాయింట్లు తో ఓవరాల్ చంపియన్షిప్ సాధించి తెలంగాణ రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్లు గా ఉన్నారని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ సందర్బముగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులును మరియు చీఫ్ కోచ్ పి .నాగేందర్ ,
కోచ్ లు ఎం.నరేశ్ ,డి.మల్లికార్జునరావు ,జన్ను గిరిప్రసాద ,ఎం.కృష్ణ లను భద్రాద్రి కొత్తగుడెం జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,ప్రముఖ అథ్లెటిక్స్ కోచ్ ద్రోణాచార్య అవార్డ గ్రహిత నాగపురి రమేశ్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్ గొట్టపు రాధాకృష్ణ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజెందర్ ప్రసాద లు అభినందించారు .విజేతల వివరాలు భద్రచలం కు చెందిన ఎస్ కె .అఫ్రీన్ షాట్ పుట్ త్రో లో బంగారు పతకం మరియు జవెలిన్ త్రో లో కాంశ్య పతకం ,పాల్వంచకు చెందిన బి.సిద్ది వినయ ,హై జంపు లో బంగరు పతకం , కొత్తగుడెం కు చెందిన ఏ .వందన హెప్టాత్లోన్ లో బంగరు పతకం , ఎం.పవన్ ,హై జంపు లో బంగారు పతకం ,ఎం.సంగీత త్రీ కిలోమీటర్ల రేస్ వాకింగ్ లో బంగరు పతకం ,భద్రచలం కు చెందిన టి .శ్రీ తేజ 200 మీటర్ల పరుగుపందెం లో బంగరు పతకం, ,ఎం.శ్రీ విద్య దొర 80 మీటర్ల హర్డిల్స్ లో బంగరు పతకం , పాల్వంచ కు చెందిన ర్ .అభినవ నాయక్ 200 మీటర్లు మరియు 110 మీటర్ల హర్డిల్స్ లో రెండు రజిత పతకాలు,బి .డీకేష్ సౌమిత్ 400 మీటర్ల హర్డిల్స్ లో మరియు 110 మీటర్ల హర్డిల్స్ రెండు రజిత పతకాలు ,కొత్తగుడెం కు చెందిన సిహెచ్.వేదశ్రీ ట్రైయాతలాన్ లో రజిత పతకం ,.ఎం .సిందు 400 మీటర్ల హర్డిల్స్ లో రజిత పతకం ,ఎం.ఇందు 1500 మీటర్లపరుగుపందెం లో రజిత పతకం , ర్ .ప్రణయ నాయక్ 80 మీటర్లహర్డిల్స్ లో రజిత పతకం , పర్కాలగండి కి చందిన పి .వెంకటేస్వరరావు హై జంప్ లో రజిత పతకం , కాచనపల్లి కి చెందిన పి .కరుణ హై జంప్ లో రజిత పతకం , ఎం.టబు 800 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం మరియు 1500 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,పీ .ఉషారాణి 5 కిలోమీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,ఎం.అఖేల్ 1500 ,800 మీటర్ల పరుగుపందెం లో రెండు కాంశ్య పతకలు , బి.గణేశ హై జంపు లో కాంశ్య పతకం గెలుపొందేరని మహిధర్ తెలిపారు.



## ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబరు 08:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం మండల కార్యదర్శి మహేందర్ అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో మంగళవారం జరిగిన సిపిఎం గ్రామ మహాసభ సందర్భంగా ర్యాలీ నిర్వహించి సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకుడు గొడుగు గోనయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కండ్లకోల శివకుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బడికె అశోక్, కుమ్మెర సుధ, ఆమనగంటి రేణుక. ఇల్లందుల స్వప్న, మునుగాల నర్సమ్మ, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవకు చిరునామాగా.. “రెడ్డి సంక్షేమ సంఘం” నిలవాలి

**కమ్యూనిటీ హాల్ నిర్మించి, సంక్షేమానికి కావాల్సిన నిధులను సమకూర్చుకుందాం**

**సేవా కార్యక్రమాలు నిర్వహించుకుందాం సంఘం గౌరవ అధ్యక్షులు: లేళ్ల వెంకట్ రెడ్డి**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.08/ అక్షరం న్యూస్**

రెడ్డి బంధువులు ఐక్యంగా ముందుకు సాగితే మహాబలం సమకూరడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. సింగరేణి కెసిఓఏ క్లబ్ లో మంగళవారం రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రెడ్డి సంఘాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను రెడ్డి బంధువులంతా ఏకం కావాలన్నారు. రెడ్డి సంక్షేమ సంఘానికి ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా సంఘాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు కోసం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. కావాల్సిన నిధులను సమకూర్చుకుంటూ ఇతరులకు సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని పేర్కొన్నారు. ముఖ్యంగా రెడ్డి కుటుంబంలో ఉన్న నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్య పరంగా రెడ్డి కులస్తులలో పేదలు ఉంటే వారి సంక్షేమానికి పాటు పడదామన్నారు.రెడ్డి సంఘం మోడల్ గా నిలవాలని,
రాష్ట్రంలో కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం మోడల్ గా నిలపాల్సి ఉందని సంఘం పెద్దలు మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సోమిరెడ్డి, కాసాని శ్రీనివాస్ రెడ్డి, ఏనమల శ్రీనివాసరెడ్డి, వై.శ్రీనివాసరెడ్డి, జవహర్ రెడ్డి తదితరులు పేర్కొన్నారు. రెడ్డి సంఘం అంటే కేరాఫ్ సేవకు నిలయంగా నిలిచే విధంగా పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. సంఘం నిర్మాణం కొరకు అభివృద్ధి కోసం ప్రతి రెడ్డి బంధువు కృషి చేయాలన్నారు. నాయకత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతే విజయాలు వరిస్తాయన్నారు. సంఘంపై నమ్మకం కలిగే విధంగా కొత్తగా ఏర్పడిన కమిటీ పని చేయాలన్నారు. సేవలందిస్తూ నిర్ణీత లక్ష్యాలను సాధించే దిశగా కమిటీ ముందుకు పోవాలని సూచించారు. సొసైటీతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతపరచాలన్నారు. మండలాలు వారిగా సంఘంలో ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. కమిటీ రెండు సంవత్సరాలుగా ఉంటుందని ఆ కమిటీ సంఘం అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాల



కొరకు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్ కార్యాచరణ గురించి విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా లేళ్ల వెంకట రెడ్డి, అధ్యక్షులుగా వజ్రాల జమలా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యరమల శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా కాసాని శ్రీనివాస రెడ్డి,
గౌరవ సలహాదారు మేరెడ్డి జనార్ధన రెడ్డి, అధికార ప్రతినిధి వై.శ్రీనివాస రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పోరెడ్డి గోపాల రెడ్డి, ముప్పాని సోమి రెడ్డి, కందుల సుధాకర రెడ్డి, లింగం పిచ్చి రెడ్డి, రెడ్డెం తులసి రెడ్డి, జవహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన ఆదివాసి విద్యా కుసుమాలు.

**ఒక ఇంట్లో ఇద్దరికీ టీచర్ పోస్టులు.**



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

2024 డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ ఫలితాలలో గిరిజన గ్రామమైన కాలనీ నాచారంలో ఒకే ఇంట్లో అక్క తమ్ముడు ఇద్దరికీ టీచర్ పోస్టులు దక్కాయి.మండల పరిధిలోని కాలనీ నాచారం ఆదివాసి గ్రామం నందు ఒకే కుటుంబానికి చెందిన బొర్ర రామ్ కోటి వారి చిన్నతనంలోనే చనిపోగా తల్లి మంగతాయి కుమార్తె, కుమారుడును ఎంతో కష్టపడి చదివించింది. తెలంగాణా ప్రభుత్వం ఈరోజు విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో అక్క బొర్ర జ్యోతి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, తమ్ముడు బొర్ర శ్రీను స్కూల్ అసిస్టెంట్ బయాలజీ నందు సెలెక్ట్ అయినట్లుగా డీఎస్సీ కమిటీ నుండి ఫోన్ కాల్ వచ్చినది. వీరిరువురు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదు గా అపోయింట్మెంట్ ఆర్డర్ లు తీసుకోబోతున్నారు. ఒకే ఇంట్లో ఇరువురికి ఉద్యోగం రావడం పట్ల గ్రామస్థులు, గ్రామ పెద్దలు, గ్రామం లోని సీనియర్ ఉద్యోగులు ఆ అక్కా తమ్ముళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. అక్క తమ్ముళ్లకు ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం(%ూజుఔజూా%), ఉమ్మడి ఖమ్మం జిల్లా పక్షాన, ఏన్కూర్ కొమరం భీమ్ ఫౌండేషన్ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## చర్చిని అనాధ ఆశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి...



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 ( అక్షరంన్యూస్ )**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో కల్వరి మహిళా స్వరం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చర్చి అనాధ ఆశ్రమాన్ని మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. జల్లేపల్లి గ్రామంలో ఇంత పెద్ద చర్చి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, క్రైస్తవ సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జాన్ వసంతమ్మ. సంఘం నాయకులు దేవరకొండ కళ్యాణి ప్రకాష్ గాదరి సైదులు వీరస్వామి మనోహర్ అనూష నిర్మల భవాని ఇగ్రి పద్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.



# హ్యాట్రిక్ విజయాన్ని అందించిన హర్యానా ప్రజలకు కృతజ్ఞతలు...





**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు**

**హర్యానా లో బిజెపి గెలుపుతో తల్లాడ లో అంబరానంటిన సంబరాలు..**

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

భారతీయ జనతా పార్టీ తల్లాడ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం హర్యానా ఎన్నికల ఫలితాలలో హర్యానాలో బిజెపి పార్టీ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన తల్లాడ రింగురోడ్డు సెంటర్ నందు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్యానాలో భాజాపా విజయానికి కృషి చేసినటువంటి నాయకులు ప్రజలందరూ కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలో ఎక్కడ ఎన్నిక జరిగినా బిజెపి విజయం ఖాయం అనిపిస్తుంది హర్యానాలో జరిగినటువంటి ఎన్నికల ఫలితాలలో నరేంద్ర మోడి మూడవసారి 100 రోజుల పరిపాలనకు హర్యానా ప్రజలు అద్దం పడ్డారని అర్థమవుతుంది .ఎన్నికల ఫలితాలను ఏ ఎగ్జిట్ పోల్ అంచనాలకు అందకుండా భాజపా విజయం సాధించడం చూస్తే అక్కడ చేసినటువంటి అభివృద్ధిని ప్రజలు మరీ మరీ కోరుకొని భాజాపాకు పడటం కట్టారని అన్నారు. రేపు రాబోయే తెలంగాణలో జరిగేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కూడా విజయ డంక మోగిస్తుందని ప్రజలందరూ కూడా భాజాపా వైపు మొగ్గు చూపుతున్నారని ఈ దేశంలో నరేంద్ర మోడీ పాలన వలె అన్ని రాష్ట్రాల్లో కూడా అవినీతి రహిత పాలన కావాలనుకుంటున్నారు. దాని ఫలితమే నేడు హర్యానాలో మూడవసారి
హ్యాట్రిక్ విజయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్ల నాగులు, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు మండల ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి కృష్ణ మండల కార్యదర్శులు రాయల
రమేష్ పెరిక కిరణ్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వాడవల్లి నాగేశ్వరరావు యువ మోర్చా మండల అధ్యక్షుడు వెల్లంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

**వేడుకల్లో పాల్గొన్నశ్రీ జయ విలాసిని డెవలపర్స్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా” కే రాంబాబు**





**ఖమ్మం/ వైరా అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో ఖమ్మం నగరం కు చెందిన శ్రీ జయ విలాసిని డెవలపర్స్ %ం% కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా”కే రాంబాబు,విజయ దంపతులకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఆటపాట కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు దంపతులు బతుకమ్మ ఆటలు ఆడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం డాక్టర్ రాంబాబు జన్మదిన వేడుకను దేవాలయ కమిటీ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు తిరుపతిరావు,
తిరుపతి శ్రీనివాసరావు, గోవిందరావు దేవాలయ భక్తులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా సామూహిక కుంకుమ పూజ

**ఓదెల / పెద్దపల్లి అక్టోబర్ 08(అక్షరం న్యూస్)**

ఓదెల మండల ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోని విఘ్నేశ్వర నగర దుర్గ మాత మండపంలో శరన్నవరాత్రులు దుర్గామాత ఉత్సవాలలో భాగంగా మంగళవారం కనకమహాలక్ష్మి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమానికి వ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దుర్గమ్మత మండపంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ప్రత్యేక పూజలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ విద్యార్థికి ఆర్థికసహాయం..




**ఖమ్మం/ వైరా అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో కుప్పెనకుంట్ల కి చెందిన క్రికెట్ ప్లేయర్ యస్వంత్ కుమార్ ఉత్తరాకాండ్ లో జరుగుతున్న అండర్19 క్రికెట్ మ్యాచ్ కు సెలెక్ట్ అయిన సందర్భం గా ఖర్చుల నిమిత్తం 5000/- రూపాయలను ఆర్థికసహాయం అందించారు. గతం లో కూడా యస్వంత్ 3 సార్లు స్టేట్స్ ఆడి బహుమతులు గెలుచుకోవటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిభ వంతులు అయినా స్పోర్ట్స్ విద్యార్థులకు ప్రోతాహం అందించటం వలన గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను కూడా వెలుగు లో కి తీసుకువచ్చి నట్టు అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో జి ఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు గంగవరపు కిషన్ ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా సభ్యులు పాల్గొన్నారు.

## మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 8/అక్షరంన్యూస్:**

నూతనంగాఎన్నికైన మున్సి పల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను మంగళవారం ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు కత్తి పద్మా రావుమాదిగమర్యాదపూర్వకంగాకలిసిపూ లమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారుఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టే కార్యక్రమాలకునూత న మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఎంతో సహాయసహకారాలు అందిస్తారని గుర్తు చే శారు ఆయన అంచెలంచెలుగా ఎదిగి మరి న్ని ఉన్నత పదవులు అనుభవించాలని ఆ కాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సన్మానించినవారిలోఎల్లారెడ్డి ఎమ్మా ర్పీఎస్ నాయకుడు మానయ్య ఎంఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడు కిరణ్ కుమార్ దండోరా అధ్యక్షుడు రామకృష్ణయ్య ఎంఆర్పిఎస్ జ లాల్ పూర్ గ్రామ అధ్యక్షుడు దుర్గయ్య ఎం ఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ త దితరులు ఉన్నారు



## కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 08:**

విజయ దశమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మ%శీ%గళవారం ఆరవ రోజుకు చేరుకన్నాయి. మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ భవనం ముందు ఏర్పాటు చేసిన దుర్గామాతకు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి శ్రీనివాస శర్మ. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మారజోడు నాగులు, చీమలపాటి శ్రీనివాస్, రఘు, మధు, లక్ష్మణ్, లింగంపల్లి నర్సింగరావు, కిషన్, కాంటేవాడ రమేష్, రోహిత్, కొంరెల్లి, రాజ్కుమార్, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బిటిపిఎస్ జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి

**పదోన్నతి కల్పించిన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ ను అభినందించిన టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర కార్యదర్శి: చారుగుండ్ల రమేష్**

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /అక్టోబర్.08/ అక్షరం న్యూస్బీ బిటిపిఎస్ పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించిన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ను టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కార్మిక సంఘాలకు ప్రాధాన్యత ఇస్తామని, బిటిపిఎస్ లో ఉన్న సమస్యలు నా దృష్టికి తీసుకు వచ్చిన ఎడల పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినారు .ఈ సందర్భంగా చారుగుండ్ల రమేష్ బిటిపిఎస్ లో పనిచేస్తున్నటువంటి ల్యాండ్ లూజర్ల సమస్యలను పరిష్కరించాలని, ఓఅండ్ ఎం కార్మికులకు పదోన్నతి కల్పించాలని తెలియజేయగా ల్యాండ్ యూజర్ యొక్క సమస్యలను అతి తొందర్లో పరిష్కరిస్తానని, ఓ అండ్ ఎం కార్మికులకు పదోన్నతి విషయం జెన్కో అధికారుల వద్ద ఉన్నదని ,వారి నుంచి క్లియరెన్స్ వచ్చిన పిదప వారికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ యొక్క సమావేశంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ముత్యాల రాంబాబు ,బిటిపిఎస్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ రెడ్డి ఎస్.కె. సాధిక్ పాషా, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల సతీష్ ,జెన్కో నాయకులు తంతర్లపల్లి కృష్ణ, బిటిపిఎస్ రీజినల్ నాయకులు వాదం ప్రసాద్, షంషుద్దీన్, ఎస్ కే రాయ్ సాబ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కార్డు ద్వారా అర్హులలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు....

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి..**







**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8( అక్షరంన్యూస్)**
కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జల్లేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పెన్షన్, రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట నూతన భవనాలు మంజూరు చేస్తామని, పురోగతిలో ఉన్న భవనాలను మంత్రి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న రోడ్డు, డ్రెయిన్ ఇబ్బందులను క్రమ పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని అన్నారు. పంచాయతీకి సొంత భవనం చాలా ఉపయోగపడు తుందని, గ్రామంలో చిన్న, చిన్న సమావేశాల నిర్వహణకు మంచి వేదిక అవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో ఒక రూమ్ ను స్థానిక యువత కోసం రీడింగ్ రూమ్ గా ఏర్పాటు చేసుకోవాలని, దీనికి అవసరమైన పుస్తకాలు, ఇతర సహకారం జిల్లా యంత్రాంగం అందజేస్తుందని అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 35 లక్షల 4 వేల 60 రూపాయలను అందజేశారు. అదే విధంగా తిరుమలాయపాలెం మండలానికి చెందిన 48 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 28 వేల రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యపు వైద్యం.

## మహిళ ప్రాణాలకు ప్రమాదం.




**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్టోబర్ 8/అక్షరం న్యూస్.**
వెంకటాపురం ప్రభుత్వ దవాఖానాలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆదివాసి మహిళ ప్రాణం ప్రమాదంలో పడిందని ఆదివాసి సంఘాల నాయకులు చింత సోమరాజు,పర్షిక సతీష్,పూనెం రామచందర్ ఆరోపించారు.చిన గంగారం గ్రామానికి చెందిన చింత భువనేశ్వరి ప్రసవం కోసం సెప్టెంబర్ 8న మండల కేంద్రంలోని సిహెచ్సిలో చేరింది.మహిళ పరిస్థితిని గమనిం చకుండా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రసవం చేశారు.పరిస్థితి చేజారడంతో ఏటూరు నాగారం వైద్యశాలకు తరలించి చేతులు దులుపుకు న్నారు.మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా కేంద్రానికి..అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం కు.. తరువాత సి కె ఎం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి ఆమె గర్భసంచి రెండు చోట్ల పగిలిందని..మూత్రనాలం,పొత్తికడుపు కింది భాగం,వెన్నుపూస డిస్క్ భాగం దెబ్బతిన్నదని వైద్యులు నిర్ధారించినట్లు మీడియాకు తెలియ జేశారు.గర్భసంచికి శస్త్ర చికిత్స చేసినప్పటికీ ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు అన్నారని తెలిపారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే మహిళ ప్రాణానికి ముప్పు వాటిల్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు.వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వెంకటాపురం సిహెచ్సి వైద్యుడు సూర్యకు ఆదివాసి సంఘ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఆదివాసీ మహి ళకు జరిగిన నిర్లక్ష్యపు వైద్యంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు.బాధ్యులపై చర్యలు తీసుకొని ఆదివాసీ మహిళకు న్యాయం జరిగేలా చూడా లని ఎమ్మెల్యేను కోరారు.బాధ్యులపై చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన చేస్తామని పత్రికా ముఖంగా హెచ్చరించారు.



# అర్హులందరికీ పారదర్శకంగా లబ్ది చేకూరుస్తున్నాం

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.**
**84 మంది లబ్ధిదారులకు 26 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**
ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా లబ్ది చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు.అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ది చేకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

## -డిఎంహెచ్ఓ డాక్టర్.సుజాత.

శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 8(అక్షరం న్యూస్)
శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి సుజాత మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఐపీ సేవలు,ఓపి సేవల రికార్డులను పరిశీలించారు.రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది హాజరు రికార్డులను,ఫార్మసీలోని పలు రకాల మందులను, ల్యాబ్,వార్డును పరిశీలించారు. సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో అందించే వైద్య సేవలు ప్రజల్లో విశ్వాసాన్ని,నమ్మకాన్ని కలిగిస్తున్నాయన్నారు. ప్రస్తుత సీజన్ లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల తో విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని,ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో డ్రై డే లో సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలన్నారు. పీహెచ్సీ, పల్లె దావకానాల లో వైద్య సిబ్బంది ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు విధులు నిర్వర్తించాలన్నారు. పిహెచ్సి పరిసరాల ప్రాంతాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.డిప్యూటీ డిహెచ్ఎంవో చందు మాట్లాడుతూ పాత్రికేయ ముఖంగా పి హెచ్ సి కి మిషన్ భగీరథ అధికారులు స్పందించి నీటి సరఫరా అందించాలని మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిహెచ్ఎంవో డాక్టర్ చందు,పి ఓ ఎం సి హెచ్ జువేరియా,డిపిఎంఓ స్వామి,హెచ్ సి డాక్టర్ ప్రతాప్, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన..

**మూడు కోట్ల 20 లక్షల తో కళ్యాణ మండపం, పలు అభివృద్ధి పనుల ఏర్పాటులను పరిశీలించిన.. డిప్యూటీ సీఎం**





**ఖమ్మం/ వైరా అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. స్వగ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో కళ్యాణ మండపంతో పాటు పలు అభివృద్ధి పనుల ఏర్పాటులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఏర్పాటు చేసిన మ్యాప్ ను పరిశీలించి అధికారాన్ని అడిగి తెలుసుకున్నారు అభివృద్ధి పనులను త్వరత గతిన పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు ఏదునూరి సీతారాములు, దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ, అడుసుమిల్లి గణేష్ సూరపనేని నాగేశ్వరరావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఏసీపీ రెహమాన్, ఎండోమెంట్ డిఇ, ఎండోమెంట్ ఏసి,
ఈవో చంద్రశేఖర్ శర్మ ,ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు కి గురైన రాకాసి తండాకి కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తల చేయూత..





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని అధిక వర్షాలకు ముంపుకి గురైన రాకాసి తండలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్ , శాస్త్రవేత్తలు డా. వి. చైతన్య, శ్రీమతి పి ఎస్ ఎమ్ ఫని శ్రీ, యంగ్ ప్రొఫెషనల్ శ్రీ. డి. శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమత్ సౌమ్య గ్రామంలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అక్కడ ఉన్న అన్ని 77 కుటుంబాలకు, సుమారు 10 రకాల నిత్యవసర సరుకులు ఆయా కుటుంబాలకు ఇచ్చి, కెవికె వారు తమ సహాయార్థం చేయూత అందజేశారు. ఈ చేయూతకి అక్కడ ఉన్న కుటుంబాలు తమకు చేసిన సహాయానికి సంతోషించి కృషి విజ్ఞాన కేంద్రం వారికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు .
అదేవిధంగా అక్కడ ఉన్న కొన్ని రైతు పొలాలను సందర్శించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను యాసంగిలో వేసుకునే పంటల గురించి వివరించారు.

# వైభవంగా దుర్గామాతకు బోనాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గణేష్ నగర్ శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో మంగళహారాలుతులతో అమ్మవారికి సమర్పించారు.మంగళవారం మధ్యాహ్నం కమిటీ సభ్యులు ఇండ్ల నుండి దుర్గాదేవి మండపం వరకు డప్పు చప్పులతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతకు పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలి సిన జిల్లాబీసీసంక్షేమసంఘం అధ్యక్షుడు: చింతల శంకర్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 8/అక్షరంన్యూస్:**
హైదరాబాద్ లోని బీసీ భవ న్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీ య అధ్యక్షుడు మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యనుమంగళవారం కామారెడ్డి జిల్లాబీసీసంక్షేమసంఘంఅధ్యక్షుడు చింత ల శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతోసన్మానించిపూలబోకెను అందించారు అనంతరం ఆయనతో బీసీల సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బీసీసంక్షేమసంఘంనాయకులు వెంక టేష్ రాములు రాజులుగోపాల్ ఉన్నారు

## ఎర్రమల వెంకటేశ్వర్ రెడ్డి కి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం, ముద్దనూరు రంగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రమల వెంకటేశ్వర్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమని మంచి ఆప్తుని కోల్పోయానని బాధపడుతూ ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆదుకుంటామని భరోసా ఇస్తూ ఓదారుస్తూ భరోసా కల్పించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ అండ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్ రావు మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు నర్సిరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడినిఆదుకొని మానవత్వాన్ని చాటుకున్న డి ఎస్ పి: శ్రీనివాసులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 8/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డిమండలపరిధిలో జ రిగిన రోడ్డు ప్రమాదంలోగాయపడిన క్షతగా త్రుడిని సమయానికి ఆదుకొని ఎల్లారెడ్డి డి ఎస్పి శ్రీనివాసులు తన మానవత్వాన్ని చా టుకున్నారు.వివరాల ప్రకారం మంగళ వా రంమధ్యాహ్నం సుమారు3గంటల ప్రాంతం లోఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధానరహదారిలో ని హాజీపూర్ తండావద్ద ద్విచక్రవాహనదా రుడుఎల్లారెడ్డి వైపునుంచి లింగంపేట్ వైపు వెళ్తున్నాడు ప్రమాదవశాత్తు అతని ద్విచక్ర వాహనం అదుపుతప్పి పొదల్లో పడిపోవ డంతో ద్విచక్రవాహదారునికి తీవ్రగాయాల య్యాయి అటువైపునుంచి వస్తున్నడీఎస్పీ శ్రీనివాసులు దానినిగమనించి వెంటనే తన వాహనాన్ని అపి స్వయంగా క్షతగాత్రునికి చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తర లించారు

## డీఎస్సీలో మెరిసిన మండల మహిళ



**శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 8(అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన కటిక రెడ్డి సుష్మిత రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ (ఎస్ జి టి) లో రెండో ర్యాంక్ సాధించారు. కూతురిని ముత్తారం గ్రామానికి చెందిన కటికి రెడ్డి సురేష్ తో వివాహం జరగడంతో ఇద్దరు పిల్లలు ఉన్నారు.సురేష్ పోలీస్ కానిస్టేబుల్ గా సిరిసిల్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. సుస్మిత మాట్లాడుతూ భర్త సురేష్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో ఆనందం వ్యక్తం చేసింది. సుస్మిత ప్రభుత్వ కొలువు రావడంతో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కార్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు



**శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 8(అక్షరం న్యూస్)**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బతుకమ్మ ముందస్తు సంబరాలు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎమ్మార్వో భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బతుకమ్మ పండుగలో ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ ను రెవిన్యూ, పంచాయతీరాజ్, ఈజీఎస్,ఐకెపి, టీచర్స్,మండల పరిధిలోని మహిళా పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొని సంబరాలు చేశారు.

## నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం..

**మరోమారు మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి.**
**కరుణగిరిలో రోడ్డు ప్రమాదం..**
**కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి..**

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : అరె బాబు ఏమైంది... దెబ్బలు బాగా తగిలినట్టు ఉన్నాయి... ఏం కాదులే నేనున్నా(రోదిస్తున్న క్షతగాత్రునితో)... ముందు అతన్ని కారు ఎక్కించండి.... ఎవరమ్మా అక్కడ (పోలీసు సిబ్బందిని) త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి.... ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ ఎస్కార్ట్ ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.... తిరుమలాయపాలెం మండల పర్యటనను ముగించుకుని మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి రామర్శించారు. వెంటనే రక్తపుమరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సీఐ సాంబశివరావును ఆదేశించడమే కాకుండా తన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహానాన్ని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సీఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



## కొలనూరు గ్రామంలో బిజెపి సంబరాలు



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 08(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలుపొందిన సందర్భంగా టపాసులు కాల్చి మరియు స్వీట్లు పంపిణీ చేశారు ఈ విజయం అందించిన హర్యానా ప్రజలకు నాయకులు అందరికీ కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మోడీ గ్రాఫ్ తగ్గిందని కొంతమంది అవాకులు చవాకులు మాట్లాడారని ఈ ఎన్నికల్లో మోడీ ప్రభావం ఇంకా 20 సంవత్సరాలైనా తగ్గదని తేలింది రానున్న తెలంగాణ స్థానిక సంస్థల ఎలక్షన్ లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని మండల అధ్యక్షుడు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, గిట్ల వేణు రెడ్డి, సిరి శెట్టి శ్రీనివాస్, కారంగుల నవీన్, గిట్ల దినేష్ రెడ్డి,మద్దెల అజయ్, ఏనమల్ల మహేష్, గొర్రె రవితేజ, దేవ మణికంఠ, చిన్నాల సుమన్, కారంగుల హర్షవర్ధన్, ఓదెల హర్షవర్ధన్, నరేష్, మిక్కీ, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## డీఎస్సీలో మెరిసిన పేదింటి బిడ్డ



**కరీంనగర్/చిగురుమామిడి /అక్టోబర్ 08(అక్షరం న్యూస్)**
ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మంద అనూష ఈనెల 8న గణితం ఉపాధ్యాయురాలిగా స్కూల్ అసిస్టెంట్ పోస్టింగ్ అందుకుంది. అనూషది నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు మంద మణెమ్మ, భూమయ్యలు నిరక్షరాస్యులు. వారికి ముగ్గురు కూతుళ్లు సంతానం. రెండో కూతురైన అనూష చిన్నప్పటి నుంచే చదువులో ముందుంది. అదే సంకల్పంతో వెనుకడుగు వేయకుండా చదువుకుంది. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో.. ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇందుర్తిలోని జిల్లా పరిషత్ స్కూల్లో ఎల్కతుర్తిలోని గురుకులంలో ఇంటర్ పూర్తి చేసింది. కరీంనగర్లోని ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ (బీఎస్సీ, ఎంపీసీఎస్) పూర్తి చేసింది. అలాగే శ్రీచైతన్య కళాశాలలో ఎమ్మెస్సీ అభ్యసించింది. హుస్నాబాద్‌లోని సంఘమిత్ర కళాశాలలో బీఎడ్ పూర్తి చేసిన ఆమె ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో 75వ ర్యాంకు సాధించింది. తాజాగా ఈనెల 8న నిర్వహించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో స్కూల్ అసిస్టెంట్ విభాగంలో గణితం ఉపాధ్యాయురాలిగా పోస్టింగ్ సాధించింది. ఆమెను గ్రామ మాజీ సర్పంచ్ సన్నిల వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, గాగిరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షుడు మంద శ్రీనివాస్, గ్రామ ప్రజలు అభినందించారు.

## ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి మంత్రి పొంగులేటి అభినందన.



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**
కూసుమంచి : ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన చిట్యాల లక్ష్మి అనే యువతికి ఆదిలాబాద్ జిల్లాలోని రిమ్స్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థినిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన తను చదువు పై మక్కువతో బాగా చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో లక్ష్మి ఇంకా అనేక ఉన్నత శిఖరాలను అధిగమించాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

## కనిపించని మహనీయుల చిత్రపటాలు..?

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు....



**కరీంనగర్/చిగురుమామిడి/ అక్టోబర్ 08(అక్షరం న్యూస్)**
పేరుకే గ్రామ సచివాలయం.. కాని, కార్యాలయంలో ఎక్కడ మహనీయుల చిత్రపటాలు కానరావడం లేదు. చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలోని దుస్థితి ఇది. నూతన గ్రామపంచాయతీ శంకుస్థాపన జనవరిలో జరగగా, ప్రారంభం జరిగే నేటికీ సుమారుగా 10 మాసాలు గడిచిన, అధికారులు ఇప్పటివరకు కార్యాలయంలో మహనీయుల చిత్రపటాలు ఏర్పాటు చేయలేదు. దీన్ని బట్టి చూస్తే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించడం లేదనే విమర్శలు సైతం స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు మాని, నూతన గ్రామపంచాయతీలో మహనీయుల చిత్రపటాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూములపై ప్రత్యేక నిఘా... కప్రా తాసిల్దార్ సుచరిత...



అక్షరంన్యూస్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఎనిమిదవ డివిజన్ భద్రయ్య కాలనీ లో సర్వేనెంబర్ (417/418)లో గల ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో స్థానికుల సమాచారం మేరకు కాప్రా తాసిల్దార్ సుచరిత స్పందించి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని రెవిన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది తో కలిసి జెసిబి సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చెర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని, అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు అని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కప్రా ఎమ్మార్వో సుచరిత హెచ్చరించారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి ప్రేమ్ సాగర్ రెడ్డి



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 08(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామంలో .హరిపురం రోడ్ లోని స్మశాన వాటిక వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో బోర్ వెల్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే తోడుపడుతున్నాడని అన్నారు, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. మాజీ ఎంపిటిసి లు చిన్న స్వామి. శంకర్. కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య. చింతం స్వామి. నాగపురి రవి. శ్రీనివాస్ గౌడ్. చీకట్ల మొండయ్య, వంగ రాజమల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 18 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 8 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి లిబైరి లక్ష్మణ్‌లి అనే వ్యక్తి యొక్క ఇంటిని వద్ద కిరాణం లో అట్టి పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు ఎస్ఐ రాజేష్ , సిబ్బంది తో కలిసి తనిఖీ నిర్వహించగా సుమారు 18 క్వింటాళ్ల %ాణూ% రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది.

పట్టుబడిన నిందితుల వివరాలు

1) బైరి లక్ష్మణ్ %ూ/శీ% రాజమల్లు వయస్సు 62 సం,, కులం పద్మశాలి వెంకటేశ్వర కిరాణం జెండా ఏరియా పెద్దపల్లి
స్వాధీనం చేసుకొన్న వాటి వివరాలు
పిడిఎస్ రైస్ 18 క్వింటాల్స్

## అధికారులతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 8/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 9వ వార్డులోనూతనంగానిర్మించబడి అర్హు లైన లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎల్లారెడ్డి ఆర్ డి ఒ మన్నే ప్రభాకర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజతో కలిసిమంగళవారం మునిసి పల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసం పూర్తిగా మిగిలిఉన్న విద్యుత్ స్తంభాల ఏ ర్పాటు రోడ్డునిర్మాణపనులనుత్వరగాపూర్తి చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టర్ రమణ సుభాష్ అప్ప గాదె తిరుపతి తదితరులు ఉన్నారు

## ఓదెల పిహెచ్ లో బతుకమ్మ సంబరాలు

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 08
(అక్షరం న్యూస్) ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలు బతుకమ్మ సంబరాలు మంగళవారం జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీలతో రంగురంగుల బతుకమ్మను పేర్చి ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ ఆటలాడి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు ఆశ వర్కర్లు అంగన్వాడీలు పాల్గొన్నారు



# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలు అందించాలి..

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
**భారీ వర్షాలు, వరదల సందర్భంగా మెరుగైన**
**సేవలు అందించిన....విద్యుత్ శాఖ అధికారులు,**
**సిబ్బందిని అభినందించిన ఉపముఖ్యమంత్రి**
**రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి పటిష్ట ప్రణాళిక.. ఉపముఖ్యమంత్రి**

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)

విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనంది%శీ%చాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్ శాఖ పనితీరుపై, విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాబోయే కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ఎంత ఉన్న అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా అందించామని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, వరదల సమయంలో అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా

నీళ్లల్లో పనిచేసిన ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని ఆభినందించారు. ఆపత్కాల సేవలు వేల కట్టలేవని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలకు స్పందించి, త్వరితగతిన పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ దృష్టికి సమస్యలు ఉంటే తీసుకురావాలని అన్నారు.

రాబోయే భవిషత్తు ను దృష్టిలో పెట్టుకొని 2029-2030 వరకు గ్రీన్ ఎనర్జీ 20,000 మెగా వాట్ల ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక లను సిద్ధం చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి కావాల్సిన బడ్జెటును పెట్టుకొని ముందుకు పోతున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల పై లోడ్ భారం పడకుండా కావాల్సిన ట్రాన్స్ఫార్మలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గృహ జ్యోతి కి సంబంధించి 200 యూనిట్ ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఉమ్మడి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 26 లక్షల వినియోగదారులకు లబ్ది చేకూరిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రైతులకు పంటతో పాటు పవర్ తో ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ ప్లాంట్ లు పెడుతున్నామని పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా మధిర లోని సిరిపురం ను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామంలోని ఇళ్లకు కూడా సోలార్ ప్యానల్స్ పెట్టి సోలరైజేషన్ గ్రామంగా తీర్చిద్దిద్దాలని అన్నారు. సోలార్ గ్రామాలుగా పైలట్ ప్రాజెక్ట్ క్రింద మధిర సిరిపురంతో పాటు, కొడంగల్, అచ్చంపేటల్లో కూడా సౌర విద్యుదీకరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి తలసరి ఆదాయం పెరగాలని అందుకు నాణ్యమైన కరెంట్ అందించడంలో కీలకమైన పాత్ర విద్యుత్ శాఖదని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి

పోలం బాట కార్యక్రమం చేపడుతున్నారని, వంగిన పోల్ లు , వదులుగా, వ్రేలాడుతూ ఉన్న లైన్ లు ఉండకూడదని , అన్నింటిని సరిచేయాలని సూచించారు. కరెంట్ పట్ల అత్యంత జాగ్రత్తగా




వ్యవహరించాలని, ప్రాణం చాలా విలువైనదని ఉపముఖ్యమంత్రి అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల షెడ్ లను తనిఖీ చేయాలనీ, మరల ట్రాన్స్ఫార్మర్ల ఫైల్యూర్లు ఉండకూడదని ఉపముఖ్యమంత్రి అన్నారు. లైన్ మెన్ లకు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటాయని, వారి ప్రవర్తన బాగుండాలని అప్పుడే ప్రజలతో సత్ సంబంధాలు మెరుగు పడుతాయని, వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా, శిక్షణ అందిపుచ్చుకుని ముందుకు పోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి ఆధునిక సాంకేతిక తర్ఫీదు అందించాలని , ఇందుకు శిక్షణ కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు, శిక్షణ తోనే మరింత అభివృద్ధిలోకి వెళతామని చెప్పారు. విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించామని, ఖాళీలను పూర్తి చేయడానికి త్వరలో నియామక ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్ కు విద్యుత్ చాలా అవసరం కనుక నిరంతరం వాటిపై పర్యవేక్షణ ఉండాలని, ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎటువంటి విద్యుత్ ఫిర్యాదులకైనా 1912 కి ఫోన్ చేయాలనీ ప్రజలను కోరారు. విద్యుత్ శాఖ ఉద్యోగస్తుల పిల్లల గురించి ఒక ఫథకాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు.

సమీక్ష లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటివల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ శాఖకు రూ. 30 కోట్ల నష్టం వాటిల్లిందని , అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్ళల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేశామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు చాలా వరకు తగ్గించామని ఆయన అన్నారు. తండాలలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి అన్నారు. ఓవర్ లోడ్ ఉన్న చోట 43% సామర్ధ్యాన్ని



పెంచామాని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రత్యమ్నాయ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటెర్లింకింగ్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజా వాణి ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రేక్ డౌన్ లు నెలకొన్నప్పుడు వెంటనే పున్నరుద్దరించడానికి రియల్ టైం డాటా అక్విజిషన్ ద్వారా సమాచారం వెంటనే సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే పున్నరుద్ధరణ చర్యలు చేపడతారని అన్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో ఆత్యంత ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. విద్యుత్ వినియోగం అనుగుణంగా ట్రాన్స్ఫార్మల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పంట పొలాల్లో వంగి పోయి ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చాలని అన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన క్రింది స్థాయి సిబ్బంది స్పందించాలని ఈ సందర్భాంగా కలెక్టర్ సూచించారు. లైన్ మెన్ ల పని తీరు పై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. అనంతరం సిఎండి, భారీ వర్షాలకు ఆర్ధరాతి సైతం లెక్కచేయకుండా మెరుగైన సేవలు అందించిన అధికారులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందచేశారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మాలోతు రాందాస్ నాయక్, ఇంఛార్జ్ డైరెక్టర్(హెచ్ ఆర్ డి) బి. ఆశోక్ కుమార్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టి. సదర్ లాల్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి, ఇంఛార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, సీజియంలు కె రాజుచౌహాన్, కె. కిషన్, కె.ఎన్. గుట్ట, బికం సింగ్, సర్కిళ్ల ఎస్ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# లికుల వృత్తులను ప్రోత్సహించేందుకు చెరువులలో, కుంటలలో చేప పిల్లలు విడుదల....

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ**
**శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**జలాశయం పూర్తి సామర్థ్యం మేరకు చేప పిల్లలు, రొయ్యలను విడుదల చేస్తాం...**

**పాలేరు జలాశయంలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ రాజ్యంలో కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను అనేక చెరువులలో, కుంటలలో విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పర్యటించి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేసారుఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాలేరు రిజర్వాయర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక చెరువులు, కుంటల, నీటి వనరులలో కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్నామని అన్నారు. జలాశయం సామర్థ్యం మేర మరో 5 లక్షల చేప పిల్లలు, రొయ్య పిల్లలు విడుదల చేయాలని స్థానిక మత్స్యకారులు కోరారని, వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తూ పూర్తి సామర్థ్యం మేర జలాశయంలో చేప పిల్లలు విడుదల



చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల్లో మత్స్యకారులు వినియోగించే వలలు, తెప్పలు కొట్టుకొని పోయాయని, వరదల వల్ల నష్టం జరిగిన మత్స్యకారులకు త్వరలోనే ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, మత్స్యకారులను ఆదుకోవడంలో యుద్ధ ప్రాతిపదికన పని చేస్తామని అన్నారు.

పేదల ముఖంలో నవ్వు చూడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు కట్టిన రివాల్వింగ్ ఫండ్ విడుదల జరిగేలా చూస్తానని అన్నారు. రేకుల షెడ్డులో చేప పిల్లలు అమ్ముతున్నారని, హైవే పక్కన షాప్ పెట్టుకుంటామని కోరారని, దానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తానని మంత్రి తెలిపారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు కొంత పరిహారం అందించామని, నదీ ప్రవాహం సమీపంలో ఉన్న ప్రజలు మరోచోట ఇల్లు కట్టుకుంటామని కోరారని, మరో చోట ఇండ్ల స్థలం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న లిఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంలో ఉందని, దీనిలో 7 లక్షల చేప పిల్లల విడుదల చేశామని అన్నారు. జలాశయంలో మరో 6 లక్షల చేప పిల్లలు విడుదల చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారని, చేప పిల్లలతో పాటు రొయ్యలు కూడా విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి ప్రజల నుంచి వచ్చిన అర్జిలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రివాల్వింగ్ ఫండ్ అంశం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, మత్స్య శాఖ ఉప సంచాలకులు ఆర్. లక్ష్మీ నారాయణ, ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్య సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపన కు పూర్తి ఏర్పాట్లు చేయాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**బోనకల్ మండలం లక్ష్మీపురం లో**
**సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల**
**కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి,**
**శంఖుస్థాపన కు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**

-ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)

ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కు యుద్ధప్రాతిపదన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. అక్కడి పరిసర ప్రాంతంలో కలెక్టర్ తిరిగి, సభా వేదిక, శంకుస్థాపన ప్రదేశం, కావాలసిన వసతులు, రోడ్డు మార్గం, భూమి చదును పనుల ఏర్పాట్లపై అధికారులకు సూచనలతో అదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శంకుస్థాపనకు ముందే రెవెన్యూ అధికారులు భూమ పూర్తి సర్వే చేపట్టి సరిహద్దు చుట్టు కంచె ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో భాధ్యతలు పంచుకోవాలని సూచించారు. ఈ నెల 11న డిప్యూటీ సీఎం చేతుల మీదుగ జరిగే శంఖుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి పాఠశాలల విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.





ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, బోనకల్ మండల తహసీల్దార్ పూర్ణచందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఏడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. అదే విధంగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి

సిద్ధార్థ్ విక్రం సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇందులో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

# పరామర్శ

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ఆది మధుసూదన్ రావు తల్లి ఆది అమృతమ్మ దిశదినకర్మకు హాజరై నూతన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియపరచిన మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కందుల సదాశివ్ కందుల అశోక్ పటేల్ ఆది బాబురావు రాయుళ్ల మదినయ్య తదితరులు పాల్గొన్నారు నివాళులు అర్పించారు



# నాణ్యమైన విద్యకు తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలవాలి...

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన**
**శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**
**రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెల నెలా వేతనాలు..**
**జిల్లా స్థాయి అధికారులు ప్రతి 15 రోజులకు సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి బస చేయాలి.. డిప్యూటీ సీఎం**



**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యకు మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ
సంక్షేమ శాఖలలో అభివృద్ధి పథకాలు, వరద సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి,
అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలచే నిర్వహిస్తున్న హాస్టళ్లు, భవనాలు, కావాల్సిన నిధులు, సమస్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్య అందించడానికి చర్యలు చేపడుతుందని అన్నారు. జిల్లా అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి బస చేయాలన్నారు. త్వరలో మేము సైతం సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, తేడా వస్తే వార్డెన్ ను బాధ్యుడిగా చేయమని, సంబంధిత జిల్లా అధికారి పైనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాధాన్యతగా స్కాలర్ షిప్, కాస్మెటిక్ చార్జ్ లు, డయట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.
హాస్టల్ డయట్ బిల్లులు ప్రతినెలా రెగ్యులర్ గా చెల్లిస్తామన్నారు. 2 నెలల క్రితం జరిగిన కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ చేయాల్సి ఉండగా, 20 పాఠశాలలకు మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయని, మిగతా చోట్ల త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల భవనాల నిర్మాణాలకు రూ. 5 వేల కోట్ల ఖర్చుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. పాఠశాలల పిల్లలకు ఇచ్చే పుస్తకాలు, యూనిఫామ్, స్కాలర్ షిప్ తదితరాలన్ని క్యాలెండర్ తయారుచేసి టైం బాండ్ గా అందజేస్తామన్నారు.
హైవేల నిర్మాణం క్రమంలో స్థానిక రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, రోడ్డు ప్రమాదాల్లో స్థానికులు ప్రాణాలు కోల్పోతున్నారని, హైవే నిర్మాణ సంస్థల నుంచి నిధులు తెప్పించి దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్తవి నిర్మించాలన్నారు.

ఇటీవల వరదల మూలంగా పైప్ లైన్లు దెబ్బ తినడంతో ఎర్రుపాలెం, కూసుమంచి మండలాల్లో పెద్ద ఎత్తున త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, అధికారులు వెంటనే విజిట్ చేసి మరమ్మతుకు గురైన పైప్ లైన్లను శరవేగంగా పునరుద్ధరించాలన్నారు.

వినియోగదారులు ఫోన్ చేసిన వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించాలని, శాఖపరంగా, సిబ్బంది వ్యక్తిగత సమస్యలు ఉంటే వినేందుకు, పరిష్కరించేందుకు కిందిస్థాయి నుంచి నా వరకు వినేందుకు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నాణ్యమైన, సంపూర్ణ విద్యుత్తును అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, 2029-30 వరకు రాష్ట్రంలో 20,000 మెగావాట్ల హరిత విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ వినియోగం బాగా పెరుగుతున్న నేపథ్యంలో ఆ మేరకు విద్యుత్ సరఫరాకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు, పోల్స్ అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్ ఇతర అంశాలను ప్రభుత్వం సిద్ధం చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఊహించని భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాకు చాలా నష్టం వాటిల్లిందని అన్నారు.
విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించి, చాలా తక్కువ సమయంలో పునరుద్ధరణ పనులు చేశారని అభినందించారు. సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, బాధితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించామని అన్నారు. ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ దీక్ష రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా లకావత్. వెంకటేశ్వర్లు

**దిశ, ఆత్మకమిటి ,ప్రజా సేవల తీరుకు వరించిన పదవి**
**ప్రోత్సహించిన ఎమ్మెల్యే తెల్లం, మంత్రులు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 8/ అక్షరం న్యూస్ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలెన్స్ కమిటి మెంబర్ భద్రాచలనికి చెందిన లకావత్ వెంకటేశ్వర్లు ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నియమించారు. దిశ ఆత్మ కమిటీ , ప్రజా సేవలో ,పార్టీలో కష్టపడి పనిచేసిన లకావత్ వెంకటేశ్వర్లు( ఎల్ వి) పనిచేయటంవలనే ఆయన పనితీరుకు గుర్తింపుగా జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నియమించాలని జిల్లా కలెక్టర్ కు భద్రాచలం శాసనసభ్యులు డా తెల్లం వెంకట్రావు సిఫార్సు చేశారు . కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందటంలో లకావత్ వెంకటేశ్వర్లు ఉదాహరణ .
తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబ నేపథ్యం ,మొదటి విద్యార్థి ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు నుంచి రాజకీయాల వైపు అతని అడుగులు పడ్డాయి. సీనియర్ నాయకులను అనుసరించి పలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రభుత్వ పథకాలపై పేదలకు, మధ్యతరగతి ప్రజలకు వివరిస్తూ,వారు ఆ పథకాలను లబ్ధి పొందేలా లకావత్ వెంకటేశ్వర్లు( ఎల్.వి) అవగాహన కల్పించేవారు. చేస్తు ముందో వరసంతో ఉండెవారు. ఎంఏ బీఈడీ చదువు పూర్తి చేసిన, ఉద్యోగ అవకాశాలు రాకపోవడంతో రాజకీయాల్లో చేరి అతి తక్కువ కాలంలోనే ప్రజలు, ఎమ్మెల్యే , మంత్రుల మన్ననలు పొందారు . అందులో భాగంగానే ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు లకావత్ వెంకటేశ్వర్లు పనితీరును గుర్తించి న జిల్లా కలెక్టర్ జిల్లా విజిలెన్స్ కమిటీ నెంబర్ గా నియమించాలని సిఫార్సు చేయటం అతని పనితీరుకు అద్దం పడుతుంది. భద్రాచలం పట్టణంలో ఎల్.వి అంటే తెలియని వ్యక్తి లేరంటే అతిశయోక్తి కాదు.
ఇంతటి బాధ్యతను నాపై పెట్టిన ఎమ్మెల్యే ,మంత్రుల నమ్మకాన్ని నిలబెడతాను బీ నాకు జిల్లా విజిలెన్స్ కమిటీలో నెంబర్ గా నియమించాలని జిల్లా కలెక్టర్ గారికి సూచించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య అంటూ తన వద్దకు వచ్చిన బడుగు, బలహీన వారికి విలువైన సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తాను. రాజకీయాలతో పాటు ప్రజాసేవను మరవనని ఆయన తెలిపారు. విద్యావంతుడు అతి చిన్న వయసులోనే అనేక సమస్యలపై ప్రజలతో మమేకంగా ఉంటారు తన సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న లకావత్ వెంకటేశ్వర్లు నేటి యువతకు ఆదర్శమని చెప్పవచ్చు

# ఐటిడిఏ లో ఘనంగా మహిళా ఉద్యోగులు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / అక్టోబర్ 8/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ని మహిళా ఉద్యోగులు ఘనంగా "బతుకమ్మ వేడుకలు" నిర్వహించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సతీమణి శ్రీమతి మనీషా అన్నారు.
మంగళవారం నాడు ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో మహిళా ఉద్యోగులు, ఐటీడీఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పూలతో అందమైన బతుకమ్మలను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను నిర్వహించడం జరిగిందనీ ఆమె అన్నారు.
అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను గుర్తుచేస్తూ ప్రకృతిని కాపాడుకుంటూ,ప్రకృతి యొక్క గొప్పతనాన్ని గుర్తించి గౌరవించుకోవడమే బతుకమ్మ పండుగ అంతర్యమని అభిప్రాయపడ్డారు. మన జీవితం ప్రకృతితో ముడిపడి ఉంటుందని , ప్రకృతి బాగుంటే మానవాళి బాగుంటుందని, అందువలనే మనం ప్రకృతిని దైవంగా భావించి పుజిస్తామని అన్నారు. ప్రకృతిలో లభించే ఔషధ గుణం కలిగిన పూలతో వేడుక చేసుకోవడం యొక్క అంతర్యం అందరూ ఆరోగ్యంగా ఉండాలని భావించి ప్రకృతినే "బతుకమ్మ" గా భావించి పండుగ చేసుకుంటామని, అందువలనే బతుకమ్మను బ్రతుకు ఇచ్చు అమ్మ అని అంటారని ఆమె అన్నారు. నేటి గిరిజన యువతి యువకులు మన సంస్కృతి సాంప్రదాయాల అంతర్యాన్ని గుర్తించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందనే సత్యం గుర్తించాలని మన పెద్దలు ఇటువంటి పండుగలను మనకు అందించారని అన్నారు. ప్రకృతిని గౌరవించి , కాపాడుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్ర పండుగ కావడం మన అందరికి గర్వకారణమని అన్నారు. నూటికి నూరుశాతం వెనుకబడిన మారుమూల ఆదివాసి గిరిజనుల సంక్షేమం మరియు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన గిరిజన అభివృద్ధి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు మహిళా ఉద్యోగుల సమక్షంలో బతుకమ్మ వేడుకలు



నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారందరికీ కృత్ఙతలు తెలియజేస్తూ.. అందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ఐ టి డి ఏ మహిళా ఉద్యోగులు మాధవి నివాసగృహం మహిళలు, సుధారాణి, మణికుమారి, స్వాతి మరియు చిన్నారి బాలికలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడిని అభినందించిన బాడీ బిల్డింగ్ జిల్లా అధ్యక్షుడు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రచలం/ అక్టోబర్ 8/ అక్షరం న్యూస్ : ఇటీవల హైదరాబాద్ లోని బాలానగర్లో జరిగిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) నీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వసంతరావు (ప్రముఖ సీనియర్ న్యాయవాదులు) అభినందించారు.
ఈ సందర్భంగా వసంతరావు గారు మాట్లాడుతూ గోవాలో ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో మహంతి వెంకట కృష్ణాజీ పాల్గొని బంగారు పతకం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రానుపోను ఖర్చులకు 5000/- రూపాయలు పారితోషకం అందించారు. గతంలో కూడా ఈ క్రీడాకారుడు జిల్లా, రాష్ట్ర, మరియు జాతీయస్థాయి పోటీల్లో కూడా పలుమార్లు పాల్గొని రాణించడం జరిగింది అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి,
వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఎంపికైన క్రీడాకారున్ని పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించడం జరిగింది.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత పరికపల్లి శ్రీనివాస్ దుర్గమ్మకు ప్రత్యేక పూజలు...

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పరికపల్లి..**



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 8( అక్షరంన్యూస్)**

పెద్ద మునగాల చర్చ్ సెంటర్ లో మహా అన్నదాన కార్యక్రమం ను కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా 14 సంవత్సరాలు ఈ సెంటర్ లో దేవినరాత్రులు నిర్వహించడం ప్రతి సంవత్సరం రెండు వేల మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపి అమ్మ వారికి పూజలు నిర్వహించి ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు అయ్యర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ సోల శ్రీను ఏపూరి సీతయ్య దెగల వేంకటేశ్వర్లు గన్నారపు అప్పారావు పగడాల కృష్ణమూర్తి రాజరపు చిన్ని లలయ్య వెంకన్న సతీష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రములో బతుకమ్మ సంబరాలు



**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 07 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణం మునిసిపల్ పరిధిలో చొప్పదండి 9వ, రాంనగర్ అంగన్వాడీ కేంద్రాలలో బతుకమ్మ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ పెరుమాండ్ల మానస, ఐ సి డి ఎస్ సూపెర్వైసర్ రమాదేవి,స్థానిక అంగన్వాడీ టీచర్స్ కోమల, మల్లీశ్వరి మహిళలు హాజరయ్యారు

# గుర్రం సేవలు చిరస్మరణీయం.





**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్టోబర్ 8/అక్షరం న్యూస్:-**
అమరజీవి కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు సేవలు మన్యం ప్రజలకు చిరస్మరణీయమని ములుగు జిల్లా సిపిఐ(ఎం) కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. గుర్రం 14వ వర్థంతి వేడుకలను మండ ల కేంద్రంలో సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో మంగ ళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం వద్ద గల ఆయన స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయ న చిత్రపటానికి సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి,గుర్రం సోదరుడు పుల్లారావు పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో వారు మాట్లా డుతూ..వ్యవసాయ నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చిన గుర్రం కమ్యూనిస్ట్ భావజాలానికి ఆక ర్షితుడై కమ్యూనిస్టు పార్టీలో అంకితభావం గల కార్యకర్తగా పనిచేశారని అన్నారు. పీడిత,తాడి త,కుల,మత,వర్గ, విభేదాలు,లేకుండా ప్రజల సంక్షేమం కోసం..పార్టీ ఎదుగుదలకు ఎనలేని సేవలందించిన గుర్రం ఈ ప్రాంత ప్రజల్లో చిర స్మరణీయుడుగా నిలిచారని కొనియాడారు. గిరి జనుల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికి అహర్నిశలు పేదల సంక్షేమం కోసం పరితపించిన వ్యక్తి అని గుర్రం వ్యక్తి త్వాన్ని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసిన వ్యక్తి మరణం పార్టీకి తీరని లోటన్నారు. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త గుర్రం వెంకటే శ్వర్లు లోని అంకిత భావాన్ని పుణికి పుచ్చుకొని పార్టీ అభివృద్ధికి ప్రజా సంక్షేమం కోసం ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపు నిచ్చా రు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దావూద్, వాసు,మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను,చారి, ఆదినారాయణ,రాములు, నాగేశ్వరరావు,మాణిక్యం,ప్రసాద్,బాబురావు,శ్రీను,రాము,కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతా ఆర్‌జి కర్ ఆస్పత్రిలో అనూహ్యా ఘటన

**ప్రభుత్వ తీరుకు వైద్యుల నిరస**
**50మంది వైద్యుల మూకుమ్మడి రాజీనామా**

కోల్‌కతా,అక్టోబర్ : కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు వైద్యులు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా వారు ఈ సాయంత్రం ప్రదర్శన నిర్వహించనున్నారు.

## ఉదారత చాటుకున్న ముదిరాజ్ యువకులు

- మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ
- కుటుంబానికి పరామర్శ



కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ యువసేన యూత్ నాయకులు మరోసారి మానవత్వం చాటుకున్నారు.ఎవరైనా, ఏదైనా కారణంతో మరణిస్తే బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.గ్రామానికి చెందిన పత్రి గోపి అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు.గ్రామానికి చెందిన ముదిరాజ్ యువసేన యూత్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ మట్లాడుతూ గ్రామంలో మంచి సేవా కార్యక్రమాలు చేయడానికి ముదిరాజ్ యువసేన యూత్ ముందు ఉంటుందని తెలిపారు.దీంతో కుటుంబ సభ్యులు ముదిరాజ్ యువసేన యూత్ నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, సంఘం సభ్యులు పాశం అనిల్, సింగసాని రంజిత్, కీసర శ్రీనివాస్, మామిడి వంశీ, పాశం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 08 అక్షరం న్యూస్

తెలంగాణలో బిజెపిని మరింత బలోపేతం చేసే దిశగా సాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బూత్ నంబర్ 54 లో ఇంటింటికీ తిరిగి ప్రజలను బిజెపిలో చేరేందుకు చైతన్యవంతులను చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 08 అక్షరం న్యూస్:

బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని మంగళవారంనాడు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జి.ఎం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల పదవ తేదీన సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పులి శ్రీనివాస్ రెడ్డి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 8 అక్షరం న్యూస్:హైదరాబాద్ లో జరిగిన పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా శ్రీరాంపూర్ మండలం ఎంపీపీ ఎస్ మొట్లపల్లి ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాస్ రెడ్డి నీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికయ్యారు.సంఘ అభివృద్ధి కి, ఉపాధ్యాయ సమస్యల సాదనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తన నియామకాన్ని ప్రతిపాదించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కర్రు సురేష్,గండు క్రిష్ణమూర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-08 అక్షరం న్యూస్

మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, మంథనిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపుప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథనిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 3 ఎకరాలు, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం భవనాల నిర్మాణాలకు 2 ఎకరాల 21 గుంటలు, కళాభారతి నిర్మాణానికి 8 గుంటలు, కమ్యూనిటీ హాల్ భవనం, ఆర్ %డ%బీ అతిధి గృహం నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 30 గుంటలు, అడవి సోమనిపల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

మంథని పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటికి ప్రస్తుతం మార్కెట్ విలువను సదరు దేవాలయానికి చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్, ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి, అక్టోబర్-08 అక్షరం న్యూస్బీ

మండలంలోని పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,ప్రజావాణి, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్లి మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులు, ప్రజా పాలన కింద హైదరాబాద్ నుంచి వచ్చే దరఖాస్తులు ప్రాధాన్యత కల్పిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం పట్ల హర్షం...

**పెద్దశంకరంపేట్ మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్...**



మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 08(అక్షరం న్యూస్):

హర్యానా రాష్ట్రంలో మూడవసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం పట్ల పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ నాయకులు బుగుడాల కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు..

## మరోసారి పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా బొంతల సతీష్ బాబు



జ్యోతి నగర్ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్....

హైదరాబాదు లో గత రెండు రోజులుగా జరుగుతున్న 35 వ రాష్ట్ర కౌన్సిల్ లో, మంథని మండలంలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బొంతల సతీష్ బాబు ని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా మరోసారి ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కార్యదర్శి దామోదర్ రెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సురేష్ కి, కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయ లోకానికి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. యూనియన్ లో బలోపేతం చేయడం ద్వారానే హక్కులు సాధించుకోగలమని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీపడి మెరుగైన ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలల గౌరవాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించే రోజు రావాలని అన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే విఫలం

- ఇంటిగ్రేటెడ్ గురుకులం దక్కకపోవడం బాధాకరం
- ఎన్నికలకు ముందు నూరిన కత్తులేమయ్యాయి
- బిజెపి నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి ధ్వజం



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 08 అక్షరం న్యూస్

పెద్దపల్లి ఎమ్మెల్యే తీరుతో నియోజకవర్గానికి రావాల్సిన పథకాలు అందడం లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన గురుకులాల ఏర్పాటులో భాగంగా 19 నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఇర్మాణాలకు శంఖుస్థాపన ఈనెల 11న చేయనుందని తెలిపిన ఆయన ఆ జాబితాలో పెద్దపల్లి నియోజకవర్గం పేరు లేకపోవడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వైఫల్యమేనని దుయ్యబట్టారు పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లోకి గురుకులాలను రాకుండా అడ్డుకున్న గత ఎమ్మెల్యేను అనుసరిస్తున్నాడని ఎన్నికలకు ముందు నూరిన కత్తుల పదును తగ్గిందా అని సురేష్ రెడ్డి ఎద్దేవా చేశారు

**లినిధులు తేవడంలో ఎమ్మెల్యే వెనకంజు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అత్యంత సన్నిహితుడిగా పేర్కొన్న ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గ అభివృద్ధి కోసం తగినన్ని నిధులు తీసుకురావడంలో మాత్రం ఘోరంగా విఫలం అయ్యాడని సురేష్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు ఎన్నికలకు ముందు ఒకమాట ఎన్నికల తరవాత మరోమాట మాట్లాడటం ఎమ్మెల్యేకే చెల్లిందన్నారు తనకు వ్యక్తిగత విమర్శలు చేయాల్సిన అవసరంలేదని నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకోసం ఎవరినైనా నిలదీస్తానని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు 25 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరయినట్లయితే గనక ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ విద్యార్థులకు ఎంతో ఉపలబ్దంగా ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు




## డిజిటల్ సర్వే వివరాలు తప్పులు లేకుండా డేటా ఎంట్రీ నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శనలి
- ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీలి
- నిషిత పరిశీలన
- కొన్ని కుటుంబాల డేటా ఎంట్రీ.లి లిస్వయంగా నమోదు చేసిన జిల్లా కలెక్టర్..
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో, నర్సాపూర్, (అక్టోబర్08):
మెదక్ జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి డిజిటల్ ఫ్యామిలీ కార్డు డేటా ఎంట్రీ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే సమర్థవంతంగా నిర్వహించామని స్వయంగా కొన్ని కుటుంబాల సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేసారు ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీ నమోదు విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సక్రమంగా సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి , నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాసులు , కౌడిపల్లి తహసిల్దార్ ఆంజనేయులు , శివంపేట్ ఎంపీడీఓ శివంపేట్ నాగేశ్వరరావు , మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రావు పాల్గొన్నారు .

# గుఱ్ఱపు మచ్చేందర్‌కు ఘన స్వాగతం...




- జ్వాలా ముఖి అమ్మవారిని దర్శించిన...
- జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్

మెదక్ బ్యూరో, కంగ్టి, అక్టోబర్ 08(అక్షరం న్యూస్):
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలంలోని ఎడ్ల రేగడి తాండా లో నేడు నిర్వహించిన జ్వాలా ముఖి మరియు రాం సింగ్ మహారాజ్ జాతర కార్యక్రమానికి వారి ఆహ్వానంమేరకు మన్నించి గుఱ్ఱపు మచ్చేందర్ ను సంప్రదాయ డోలు డప్పులతో ఘన స్వాగతం పలికిన తాండా వాసులు..ఆలయ కమిటీ సభ్యులు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు..అయన వెంట ప్రతినిధులు, నాయకులు.
తదుపరి వారిని సన్మానించిన ఆలయ పీఠాధిపతి మంగళ్ చంద్ మహారాజ్ అనంతరం తీర్థ ప్రసాదాలను తీసుకుని వారి సంప్రదాయ దుస్తులతో వారితో కలిసి వారి ఆచార నృత్యాలను చేశారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతీ,నారాయణఖేడ్ తాజా మాజీ జెడ్పిటిసి ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, కృష్ణపూర్ తాజా మాజీ ఎంపిటిసి సాగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి అంజయ్య, నాగల్గిద్ద తాజా మాజీ వైస్ ఎంపిపి పండరి యాదవ్,కంగ్టి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కె గంగారాం ముదిరాజ్,తడ్కల్ మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్,కృష్ణపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,దామర్గిద్ద పీఎం తాజామాజీ సర్పంచ్ శంకర్,స్థానిక గ్రామ సర్పంచ్ బల్ రాం,రాసోల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ సాయిలు,గుఱ్ఱపు బాలరాజు,తాండా వాసులు,మహిళా మణులు, యువత తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వరద బాధితులకు సహాయార్థంగా విరాళాల సేకరణ





జ్యోతి నగర్ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుడు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో మా వంతుగా విరాళాలు సేకరించి కార్యక్రమం ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ మేదర్ బస్తి అశోక్ నగర్ విరాళాల సేకరణను కార్యక్రమం నిర్వహించడం జరిగింది విరాళాల సేకరణ మొత్తం డబ్బులు గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిరుద్యోగ కళాకారుడు రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్న, పిలుపుమేరకు ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గాజుల రమేష్, కాసర్ల రమేష్, దుబాసి శ్రీనివాస్, కోట మహేష్, దొబ్బేట పుష్పలత, శ్రావణి, చిలుక రమాదేవి, రాణి, సాహెన, చిలుక సమ్మయ్య, బొమ్మగా వంశీ, రవివర్మ, బాల శంకర్, పులిపాక బానయ్య, అంబాల సతీష్, ఎండి రజాక్, రాచర్ల రాజు, బియ్యాల తిరుపతి, వందల సంపత్, సింగరేణి సదానందం, బండి రమాదేవి, ఆరేపల్లి నాగరాజు, కన్నూరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ పరిధిలోని విధ్యార్థిని విధ్యార్థులకు, యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలు

**పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**



జ్యోతి నగర్ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం లిఅక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే "లి సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ., ఐజి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20 వతేదీ సాయంత్రంలోగా కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో %చీ×దీ% ఇన్స్పెక్టర్ కార్యాలయం లేదా పోలీస్ పిఆర్వో కి అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఞ% 8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని, కమీషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుం దన్నారు. మరిన్ని వివరాల కోసం 871265 6596,8712 656587 నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.

## జీ.ఓ.76 ద్వారా ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /8 అక్టోబర్/ అక్షరం న్యూస్: జీ.ఓ.నెం 76 అన్ లైన్ ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 10 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు,అమ్మకాలు జరగక ప్రజలు ఆర్దికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,హరికృష్ణ,మురళి,తనుష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరైన.. నూతన గ్రంథాలయ భవన నిర్మాణం ఎప్పుడు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 8 అక్షరం న్యూస్: గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉంది. భవనం ఎప్పుడు కూలుతుందో , ఎప్పుడు పడిపోతుందో, తెలియని పరిస్థితి ఉందని గ్రామస్తులు పాఠకులు భయపడుతున్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న గ్రంథాలయ భవనము శిథిలమై పెచ్చులు ఊడిపోయి ఎప్పుడు పెచ్చులు ఊడి పడతాయో అనే భయభ్రాంతుల మధ్య పాఠకులు కాలం వెళ్ళదియాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పాఠకులు భావిస్తున్నారు. గతంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ ఆలస్యం జరుగుతుండడంలో ఆంతర్యం ఏంటో తెలియక పలువురు పాఠకులు విమర్శిస్తున్నారు. ప్రస్తుత భవనం అందరికీ అనుకూలంగా ఉండి బ్యాంకుకు వచ్చేవారు గానీ ఏదైనా పనుల నిమిత్తం పాఠకులు ఖాళీ సమయంలో పుస్తకాలు కానీ పేపర్లు కానీ పటించడానికి ఉంది. కానీ గతంలో జడ్పిహెచ్ఎస్ శ్రీరాంపూర్ పాఠశాల ఆవరణలో టెంకాయ కొట్టి స్థల సేకరణ చేయడం జరిగిందని అక్కడ నిర్మించడం వలన కేవలం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పనికి వస్తుంది తప్ప పాఠకులకు ఉంటుందని పలువురు పాఠకులు అభిప్రాయ పడడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని తొలగించి అదే స్థానంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మిస్తారని పాలూరు పాఠకులు కోరుకుంటున్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడికి ఘనంగాసన్మానం



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 08: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షుడు జైన రమేష్ ను మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశు ్యలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు, జిల్లాలోఆర్యవైశ్య సంఘాల బలోపితానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు, ఆర్యవైశ్యుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె వీరయ్య, సంఘం నాయకులు అయితా జయ రాములు, గజ్జి వీరవజ్రయ్య, పోకల శివకుమార్, తుమ్మలపల్లి సోమేశ్వర్, కూరెళ్ల పెద్దఉపేందర్, పడకంటి రవిందర్, చిన్నఉపేందర్.పల్లా వెంకటరమణ, రాజేందర్, శ్యాంశెట్టి శంకరయ్య, గందె రవీందర్,పుల్లూరి నర్సింహులు, గందె లిరిల్ కుమార్, సంతోష్, లింగయ్య, బచ్చు చిరంజీవులు. నాగన్న, శ్రీనివాస్, లచ్చన్న, వీరమల్ల రాజేశ్వర్, రాజు, పాలకుర్తి చిరంజీవి, దుద్దిల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా ప్రణాళికలు రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గ్రామ అభివృద్ధి ప్రణాళికలను క్రమ మార్గం ప్రకారం అమలు చేయాలి
- గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -08 అక్షరం న్యూస్
సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఈటిసి హసన్పర్తి ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన పై శిక్షణ అందించడం జరిగిందని, దీనిని ఉపయోగించుకుంటూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చేయాల్సిన పనులు గుర్తించాలని, వివిధ శాఖల ద్వారా మన గ్రామానికి వచ్చే నిధులు అంచనా వేస్తూ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని, గ్రామసభ నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించి ఆమోదింప చేసుకోవాలని, ఆమోదించిన గ్రామ అభివృద్ధి ప్రణాళికలను ఈ గ్రామ పంచాయతీ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలు క్రమంగా అమలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ అభివృద్ధి పురోగతిని ప్రతి నెల రివ్యూ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈ.టి.సి కళాశాల ప్రిన్సిపాల్ విజయా నాయక్, ఎంపీడీవోలు ,పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఏరియా-1 జి డి. కే 2 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి పూజల్లో పాల్గొన్న శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం జీడికే 2 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కార్మికుల అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించడం జరిగింది.
సింగరేణి కార్మిక వర్గంకి కాంగ్రెస్ ప్రభుత్వం లో 33% లాభాల వాటా ప్రకటించి కాంటాక్ట్ కార్మికులకు చరిత్రలో లేనివిధంగా 5000 రూపాయలు ఇచ్చింది అని చెప్పడం జరిగింది
అమ్మవారి ఆశీస్సులతో రామగుండం ప్రజానీకం సింగరేణి కార్మిక కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందిసింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు అందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలుపడం జరిగిందిఇంకా ఈ కార్యక్రమంలో అర్జి వన్ జి ఏం లలిత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్,సాయికుమార్, మోహన్ బాబు, రాసమల్ల కిరణ్ సింగరేణి అధికారులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 08: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది. ఆ వర్కర్లు మంగళవారం బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఆట పాటలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ దద్దరిల్లింది. కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్. కిషన్, వైద్య సిబ్బంది స్టెల్లా, య శోద. యాదలక్ష్మి, మరియ, కొంరమ్మ, స్వర్ణలత, సంధ్యా రాణి, రమ. అనిత, రజిత, దయామణి,విష్ణువర్ధన్, పాండరీ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైనరైతులందరికీ బేషరతుగా రుణ మాఫీవర్తింపచేయాలి

**సొసైటీ అధ్యక్షుడు: ఏగుల నర్సింలు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 8/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలోని ప్రాథమికవ్యవసాయసహకారసంఘం అ ధ్యక్షుడు ఏగుల నర్సింలు అధ్యక్షతన మం గళవారం సంఘ భవనములో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావే శంలో సొసైటీ ఉపాధ్యక్షుడు మత్తమాల ప్ర శాంత్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ల సమక్షంలో సొసై టీ సిఈఓ ఎం విశ్వనాథం సంఘం యొక్క లావాదేవీలు సెప్టెంబర్ అక్టోబర్ నెల జమ ఖర్చులను సభ్యులకుచదివి వినిపించారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు మాట్లాడుతూ అర్హులైన రైతులం దరికీ బేషరతుగా 2లక్షల రుణమాఫీ వర్తిం పజేయాలనితీర్మానించినట్లు తెలిపారువరి కోతలు ప్రారంభమైనందునరైతులు దళా రుల బారిన పడకుండా దసరా పండగ త రువాత వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారుఈకార్యక్రమం లో సొసైటీ ఉపాధ్యక్షుడుమత్తమాల ప్రశాం త్ గౌడ్ డైరెక్టర్లు యంసూర్య ప్రకాష్ యం పొలయ్య వైబాలరాజ్ ఎల్ లక్ష్మణ్ సీహెచ్ సుఖేందర్ రెడ్డి యంసత్యవ్వ ఎన్ గోపికృష్ణ పినారాయణఎన్ నర్సింలు సిబ్బంది సత్య నారాయణ సాయిబాబా మల్లేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర పి.ఆర్.టి.యు అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపెల్లి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 08 అక్షరం న్యూస్:



తెలంగాణ రాష్ట్ర పి.ఆర్.టి.యు యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపెల్లి రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు హైదరాబాద్ లో జరుగగా ఆయనను ఎన్నుకున్నారు. ఈయన ములకపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి వేగోళపు సత్యనారాయణ లు రాజ్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం వెలిబుచ్చారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే..!!

**రైల్వేస్టేషన్ ఎరియాలో దుర్గామాత ను దర్శించుకున్న బిజెపి నేత సంధ్యారాణి.**





జ్యోతి నగర్ అక్టోబర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం రైల్వే స్టేషన్ ఎరియాలో సాయిబాబా ఆలయం వద్ద నవదుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మంగళవారం బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమం పాల్గొన్నారు. ఉత్సవ సమితి సభ్యులతో ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో సమాజంలో శాంతి, సమృద్ధి, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు..ప్రజలు అందరూ ఒకటిగా ఉండి, ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో మంచిని వ్యాప్తి చేయాలని అమ్మవారి మాల ధరించిన భక్తులకి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ధార్మిక ఉత్సవాలు ప్రజల మధ్య ఏకతను, సహకారాన్ని పెంపొందించేందుకు ఎంతో సహాయపడతాయని అన్నారు. దసరా వంటి పండుగలు మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, ఈ పండుగలను మనం పెద్దఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాక, సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సాగర్,వేణు,అక్షయ్,అనిల్,పండు,మహేష్,భాస్కర్,దుర్గ,శివ,మల్లేష్,రేణుక,సునితా, పావని,స్వాతి,లావన్య,భాగ్య,పద్మ,రేణుక,క్రాంతి,కనకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## డిజే సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వాలి

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 08: లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి డిజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్న మాకు డిజే సౌండ్ సిస్టంను నిషేదించడంతో ఉపాధి కోల్పోయి మా కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొందని డిజే సౌండ్ సిస్టం మండల కమిటీ అధ్యకుడు వై.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు, డిజే సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వాలని కోరుతూ డిజే సౌండ్ సిస్టం మండల కమిటీ సభ్యులు మంగళవారం తహసీల్దార్ ఎండి.మోహ్సిన్ ముఖ్తబకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిజే సౌండ్ సిస్టం మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిజే సౌండ్ సిస్టంతో మాతో పాటు మరి కొందరు పరోక్షంగా ఉపాది పొందుతున్నారని. తెలంగాణ ఉద్యమ సమయంలో డిజే సౌండ్ సిస్టం ద్వారా గ్రామ గ్రామానికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబందించిన పాటలతో ప్రజలను చైతన్యపరుస్తు తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో దుర్గ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి

**మంథని సీఐ రాజు**

రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 08 అక్షరం న్యూస్:
దుర్గ నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంథని సీఐ రాజు అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో గల దుర్గామాత నిర్వాహకులు మరియు కమిటీ సభ్యులతో రామగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు పాల్గొని మాట్లాడుతూ గత గడిచిన గణపతి నవరాత్రులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరగడం జరిగింది. అదేవిధంగా దుర్గా నవరాత్రులు కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కమిటీ మెంబర్లకు తెలియజేయడం జరిగింది. ఊరేగింపు సమయాల్లో ఎవరు కూడా డీజే సౌండ్స్ వాడవద్దని హెచ్చరించడం జరిగింది. రానున్న దసరా సందర్భంగా ప్రజలందరూ కూడా పోలీసు వారు సూచనలు పాటించి , ప్రశాంత వాతావరణంలో పండగను నిర్వహించుకోవాలని తెలియజేయడం జరిగింది.

## కమ్యూనిస్టు కార్యోన్ముఖుడు...

సమ సమాజ స్వాప్నికుడు దొడ్డ కృష్ణయ్య..



అదే ఆశయ సాధనలో అలుపెరగకుండా ఆయన సోదరుడు ప్రయాణం...
అదే మీ గ్రామంపై ఆ కుటుంబం యొక్క కమిట్మెంట్...
దొడ్డ కృష్ణయ్య 31 వ వర్ధంతి సభలో వక్తలు...
ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 8 (అక్షరంన్యూస్)
సమసమాజ స్వాప్నికుడు కమ్యూనిస్టు
పార్టీ సిద్ధాంత కార్యోన్ముకుడు కామ్రేడ్
దొడ్డ కృష్ణయ్య అని పలువురు వక్తలు కొనియాడారు.

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో సోమవారం రాత్రి అమరజీవి కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య 31 వ వర్ధంతి సభ తల్లాడ మండలం మాజీ
ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన అన్నారుగూడెం గ్రామ ప్రధాన కూడలిలో అశేష జన వాహిని మధ్య జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు మధిర నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ పదిమందికి సేవ చేయాలన్న తపన వారి కుటుంబానికే దక్కుతుందని గత 50 సంవత్సరాలుగా గ్రామ శ్రేయస్సు కోరి వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గ్రామ అభివృద్ధికి జవానులులా పనిచేసి సమిదలయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.
అనంతరం బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ తాళ్లూరి జీవన్ కుమార్ మాట్లాడుతూ దొడ్డ కృష్ణయ్య మరణించి నేటికీ 30 సంవత్సరాలు గడిచిన కూడా ఇంత పెద్ద ఎత్తున ప్రజలు ఆయనను స్మరించుకోవడం అంటే ఆయన ఎంచుకున్న సామాజిక భావాలు మీలో అంత గొప్పగా నిర్మించబడ్డాయని నిజంగా కృష్ణయ్య అమర జీవేనని ఈ సందర్భంగా కృష్ణయ్య సేవలను ఆయన కొనియాడారు అంతే కాకుండా ఆయన ఆశయాలను పూర్తిస్థాయిలో గ్రామ ప్రజానీకానికి చేరువ చేయాలంటే ఒక విశ్లేషణాత్మకమైన పంథాను అనుసరించాలని ఆయన సోదరుడు దొడ్డ శ్రీనివాసరావు గుర్తించి శాంతి సమన్వయ విధాన మార్గాన్ని ఎంచుకొని గ్రామాన్ని వినూత్నమైన అభివృద్ధి పథంలో నడిపించాడని చెప్పడంలో ఏమాత్రం సందేహం గాని, అతిశయోక్తి గాని లేదని మీరు ఆయనకు చేయూతనివ్వండి గ్రామాభివృద్ధిని ఆయన నాయకత్వంలో మీ సొంతం చేసుకోండని అంతకుమించిన శక్తి సామర్థ్యాలు ఆయనలో మెండుగా ఉన్నాయని లిఆయనో ప్రొఫెషనల్ పొలిటిషన్లి నని ఈరోజు ఈ సభను చూస్తేనే అర్థమవుతుందని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వక్తలు కామ్రేడ్ కృష్ణయ్యకు నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వెలుబుచ్చారు.
ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ తాళ్లూరి జీవన్ కుమార్, సిపిఎం పార్టీ తల్లాడ మండల సీనియర్ నాయకులు నల్లమల పుల్లయ్య,సొసైటీ చైర్మన్ రెడ్డెం మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, ఏన్కూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు,బాలపేట గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,బీసీ సంఘం యువజన నాయకులు తోట శ్రీనివాసరావు,సుంకర రాజారావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య,ఆ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్,ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఇస్నపల్లి పిచ్చయ్య,శ్రీనివాసరావు, యువజన నాయకులు గొడ్ల మోసే, వెస్లీజియన్, ఇస్నపల్లి బాబురావు, నరసింహారావు, బాలపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మోహన్ రావు, మాజీ వార్డ్ మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు,రజక సంఘం నాయకులు తాళ్లూరి బుల్లి రాములు,తాళ్లూరి రాములు,పావురాల కిట్టయ్య,బీసీ సంఘం నాయకులు స్టాలిన్,సాంబ,కొమరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్



# అసలు కథంతా పార్ట్-2లోనే ఉంది

### దేవర దర్శకుడు కొరటాల శివ వెల్లడి


కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా 'దేవర'ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి విజయాన్ని అందుకొని ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ నింపింది. దీనికి కొనసాగింపుగా పార్ట్ 2 రానుందని దర్శకుడు గతంలోనే ప్రకటించారు. తాజాగా కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర 2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దీంతో అభిమానుల అంచనాలు రెట్టింపయ్యాయి.

'పార్ట్ 2లో జాన్వీ పాత్ర అసాధారణంగా ఉంటుంది. ఆశ్చర్యపోతారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. సినిమా చూసే ప్రేక్షకులు సీట్ ఎడ్జికి వస్తారు. ఒక దర్శకుడిగా నేను పార్ట్ 2 విషయంలోనూ ఎంతో నమ్మకంగా, ఆసక్తిగా ఉన్నాను. కథలో అసలు మలుపు పార్ట్ 2లోనే ఉంది. ప్రతీ పాత్ర హైలో ఉంటుంది. ఎన్టీఆర్ అభిమానులందరికీ ఒక్కటే చెబుతున్నా.. పార్ట్1లో మీరు చూసింది 10 శాతమే.. రెండో భాగంలో 100శాతం చూస్తారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుంది. కొన్ని సన్నివేశాలు మీరు జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అందిస్తాయి. ఈ విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. తారక్ నటన గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అతడు తన పాత్రకు జీవం పోస్తాడు' అని కొరటాల శివ 'దేవర 2' విషయంలో ధీమా వ్యక్తంచేశారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ కూడా 'దేవర 2' గురించి మాట్లాడిన సంగతి తెలిసిందే. మొదటిభాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్ 2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేసినట్లు చెప్పారు. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందని తెలిపారు. కథ సిద్ధంగా ఉందని.. మెరుగులు దిద్దాలన్నారు. కొరటాల శివ 'దేవర' కోసం ఎంతో కష్టపడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' ఇప్పటివరకు రూ.466 కోట్లు వసూలు చేసింది.త్వరలో రూ.500కోట్ల క్లబ్‌లోకి చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



### దసరాకు కాదు...దీపావళికి అంటూ తమన్ పోస్ట్

రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.





# పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్




మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక

పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.

# రజనీకాంత్ సూచనతో ...వేట్టయాన్..కథలో మార్పు




రజనీకాంత్ హీరోగా టి.జె.జ్ఞానవేల్ తెరకెక్కించిన చిత్రం 'వేట్టయన్' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈ సినిమా కథ గురించి రజనీ ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. టి.జె.జ్ఞానవేల్ మొదట తీసుకువచ్చిన కథకు రజనీ మార్పులు సూచించారట. దానిలో కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయమని కోరారట. కుమార్తె సౌందర్య సిఫార్సు మేరకు రజనీకాంత్ 'వేట్టయన్' కథను విన్నట్లు చెప్పారు. 'టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన 'జైభీమ్' సినిమా నాకెంతో నచ్చింది. కానీ, గతంలో జ్ఞానవేల్‌తో ఎప్పుడూ మాట్లాడే అవకాశం రాలేదు. 'వేట్టయన్' కథ వినమని సౌందర్య నాకు చెప్పడంతో విన్నాను. బాగుందనిపించింది. అయితే, ఈ సినిమా తీయడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకే కథలో కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలని కోరాను. 10 రోజుల సమయం అడిగాడు. 'కమర్షియల్ సినిమాగా మారుస్తాను. కానీ, నెల్సన్ దిలీప్‌కుమార్, లోకేశ్ కనగరాజ్‌ల సినిమాగా మార్చలేను. నా శైలిలో ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథను మారుస్తాను' అని జ్ఞానవేల్ చెప్పాడు. 'నాకు అదే కావాలి.. లేదంటే లోకేశ్, దిలీప్‌ల దగ్గరకే వెళ్లేవాడిని కదా' అని చెప్పా. 10 రోజుల తర్వాత కథలో మార్పులు చేసి తీసుకొచ్చాడు. అది చూసి నేను ఆశ్చర్యపోయాను' అని రజనీకాంత్ తెలిపారు. ఈ సినిమాకు అనిరుధ్ మాత్రమే సంగీత దర్శకుడిగా ఉండాలని జ్ఞానవేల్ పట్టుపట్టినట్లు రజనీ గుర్తుచేసుకున్నారు. తమిళనాడులో గతంలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ నేపథ్యంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇది రజనీకాంత్‌కు 170వ చిత్రం. ఆయన ఇందులో రిటైర్డ్ పోలీసు అధికారిగా కనిపించనున్నట్టు సమాచారం. అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా, రితికాసింగ్, మంజు వారియర్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. తెలుగులోనూ అదే పేరుతో విడుదల కానుంది.

# వెంకీ మూవీ సీరియల్ పై శ్రీను వైట్ల ఆసక్తి

రవితేజ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వెంకీ' 2004లో



విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడవేం కాదు.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అందులోని పలు సన్నివేశాలను తలచుకోవడమే ఆలస్యం ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు పూస్తాయి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ ఏ హీరోతో చేస్తారనే ప్రశ్నకు శ్రీను వైట్ల సమాధానమిచ్చారు. ఆయన తాజా చిత్రం 'విశ్వం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'వెంకీ' గురించి మాట్లాడారు. వెంకీ' సీక్వెల్ ఎవరితో చేస్తాననేది చెప్పడం కష్టం.

అందులో నటించే హీరో కచ్చితంగా నాకు మంచి స్నేహితుడై ఉండాలి. రవితేజ నాకు మంచి ఫ్రెండ్ కాబట్టి ఆ సినిమా అంత బాగా వచ్చింది. నేను ఏ హీరోతో చేసినా వాళ్లు నాకు స్నేహితులు అవుతారు. అలాంటి రిలేషన్ ఉన్నప్పుడే సినిమా బాగా వస్తుంది. ప్రస్తుతం చాలామంది టాలెంటెడ్ హీరోలు ఉన్నారు. వాళ్లందరూ కామెడీతో అలరిస్తున్నారు. వాళ్లలో ఎవరికైనా దీని సీక్వెల్ సెట్ అవుతుంది. ఒకరి పేరు చెప్పడం కష్టం అని చెప్పారు. 2004 మార్చి 26న విడుదలైన వెంకీ సంచలనం సృష్టించింది. రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్ అలాగే గజాలాగా బ్రహ్మానందం, బొక్కా సుబ్బారావుగా ఏవీఎస్.. ఇలా ప్రతిఒక్కరూ వారి కామెడీతో అదరగొట్టారు. ముఖ్యంగా ట్రైన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికీ ఈ సినిమా దృశ్యాలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. దీనికి సీక్వెల్ రావాలని ఎంతోమంది కోరుకుంటున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609